TIMES OF VARTHA (18-06-2025)M_nelgiri main pages (13-02).qxd 6/18/2025 6:29 AM Page 1


# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : మంజుల దాసు

తెలంగాణ బుధవారం, 18 - జూన్ - 2025 సంపుటి : 16 సంచిక : 326 పేజీలు 08 వెల : 6/-


# టెహరాన్‌ను ఖాళీ చేయండి

## ఇరాన్ ప్రజలకు ట్రంప్ హెచ్చరిక



### జీ-7 సదస్సు నుంచి హుటాహుటిన వాషింగ్టన్ రాక

**వాషింగ్టన్:** ఇరాన్, ఇజ్రాయిల్ మధ్య మొదలైన ఘర్షణలు ఐదోరోజుకు చేరుకోవడంతో అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ మంగళవారం హుటా హుటిన కెనడా నుంచి వాషింగ్టన్ తిరిగి వచ్చారు. జీ-7 సదస్సుకు హాజర య్యేందుకు కెనడా వెళ్లిన ట్రంప్ తన పర్యటనను కుదించుకొని ఒక రోజు ముందే స్వదేశానికి చేరుకున్నారు. 'మధ్యప్రాచ్యంలో జరుగుతున్న పరిణామాల దృష్ట్యా ప్రపంచ నేతల సమావేశం నుంచి ట్రంప్ తిరిగి వచ్చారు' అని శ్వేతసౌధం తెలిపింది. అధ్యక్ష భవనంలోని సిట్యుయేషన్ గదిలో సిద్ధంగా ఉండాలని ట్రంప్ తన జాతీయ భద్రతా బృందాన్ని ఆదేశించారంటూ వార్తలు వచ్చాయి. సంక్షోభాల సమయంలో అమెరికా ఇంటెలిజెన్స్, జాతీయ భద్రతా బృందం ఈ గదిలో సమావేశమై నిర్ణయాలు తీసుకుంటుంది. 'కెనడా నుంచి నేను వాషింగ్టన్‌కు తిరిగి రావడానికి, కాల్పుల విరమణకు ఏం సంబంధం లేదు. దాని కంటే పెద్ద పనే ఉంది. వేచి చూడండి' అని ట్రంప్ విలేకరు లను ఊరిస్తూ చెప్పారు. ఇదిలా వుండగా కెనడాలో ట్రంప్ ఇరాన్ ప్రజలకు హెచ్చరిక జారీ చేస్తూ రాజధాని టెహ్రాన్‌ను తక్షణమే ఖాళీ చేయాలని సూచించారు. అమెరికాతో అణు ఒప్పందంపై ఇరాన్ సంతకం చేసి ఉండాల్సిందని పునరుద్ఘాటించారు. ట్రంప్ తన సామాజిక మాధ్యమం ట్రూత్ సోషల్‌లో ఓ పోస్ట్ పెడుతూ 'అణు ఒప్పందంపై సంతకం చేయాలని నేను ఇరాన్‌కు చెప్పాను. వారు చేసి ఉండాల్సింది. కానీ చేయలేదు. సిగ్గుచేటు. ప్రాణనష్టం జరిగింది. ఇరాన్ వద్ద అణ్వాయుధం ఉండకూడదు. అంతా అయిపోయిందని నేను అంటున్నాను. ప్రతి ఒక్కరూ టెహరాన్‌ను ఖాళీ చేయాలి' అని హెచ్చరించారు.



### కాల్పుల విరమణ ప్రతిపాదనకు 'నో'

ఇజ్రాయిల్, ఇరాన్ మధ్య కాల్పుల విరమణ అవకాశాలను ట్రంప్ పరిశీలిస్తున్నారని ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ తెలిపారు. ముందుగా కాల్పుల విరమణ పాటించి, ఆ తర్వాత రెండు దేశాలు చర్చలు ప్రారంభించాలని ఆయన సూచించా రు. కాల్పుల విరమణ ప్రతిపాదనను ట్రంప్ తోసిపు చ్చారు. మాక్రాన్‌పై ఆయన మండిపడుతూ 'నేను కాల్పుల విరమణ కోసం కృషి చేసేందుకే జీ-7 సదస్సును వీడి వాషిం గ్టన్ డీసీ వెళ్లానని మాక్రాన్ పొరబాటుగా చెప్పారు. అది తప్పు. నేను వాషింగ్టన్ ఎందుకు వచ్చానో ఆయనకు తెలియ దు' అని అన్నారు. కాగా ఇరాన్-ఇజ్రాయిల్ మధ్య నెల కొన్న ఉద్రిక్తతలను నివారించాలంటూ జీ-7 దేశాల అధినేత లు రూపొందించే ముసాయిదా ప్రకటనపై ట్రంప్ సం తకం చేయబోరని అమెరికా అధికారి ఒకరు సోమవారం చెప్పారు. ఇరాన్, ఇజ్రాయిల్ మధ్య ఉద్రిక్తతలు పెరుగుతు న్నప్పటికీ టెహ్రాన్‌తో అణు ఒప్పందం కుదుర్చుకోవాలని ట్రం ప్ భావిస్తున్నారని అమెరికా రక్షణ మంత్రి హెగ్‌సేథ్ తెలిపా రు. మధ్యప్రాచ్యానికి అదనపు దళాలను తరలిస్తున్నామని ఆయన చెప్పారు. అమెరికా యుద్ధ విమాన వాహక నౌక యూఎస్ఎస్ నిమిట్జ్ సోమవారమే ఆగేయాసికాకు బయలు దేరింది. ఇజ్రాయిల్ సైనిక చర్యలో అమెరికా భాగస్వామి అవు తుందా కాదా అనే విషయంపై ట్రంప్ ఏమీ మాట్లాడడం లేదు.

మిగతా 7లో..



## పట్టణ రోడ్లకు దీటుగా

# పల్లెరోడ్లు..

### హ్యామ్ విధానంలో 18,472 కి.మీ రోడ్ల ఆధునికీకరణ

### రెండు రోజుల్లో మార్గదర్శకాలు: మంత్రి సీతక్క

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

పట్టణ రోడ్లకు దీటుగా ప్రజలకు సౌకర్యంగా ఉండేలా.. హ్యామ్(హైబ్రిడ్ యాన్యుటీ మోడల్)విధానంలో పల్లెరోడ్ల నిర్మాణం చేపట్టనున్నట్లు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క తెలిపారు. సచివాలయంలో సంబంధిత అధికారులతో మంత్రి మంగళవారం సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. హ్యామ్ విధానంలో గ్రామీణ ప్రాంతాల రోడ్ల నిర్మాణానికి ఇటీవల జరిగిన కేబినెట్ సమావేశంలో ఆమోదం లభించిందని, ఈ ప్రాజెక్టుకు సంబంధించి మార్గదర్శకాలతో రెండు రోజుల్లో జీవో విడుదల చేస్తామన్నారు. ఈ విధానం ద్వారా రాష్ట్రంలో 18,472 కిలోమీటర్ల మేర గ్రామీణ రహదారులను ఆధునికీకరిస్తామని తెలిపారు. అదేవిధంగా ఎంపీడీవోల బదిలీల ఫైలు సీఎం వద్ద ఉందని, వారికి సంబంధించిన వాహనాల భత్యం ఫైల్ ఆర్థిక శాఖ వద్దకు చేరిందని, ఈ రెండు ఫైళ్లకు కొద్దిరోజుల్లో అనుమతి రానుందని మంత్రి సీతక్క వెల్లడించారు.



# ఇది హేయమైన చర్య

### టిపిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

బిఆర్ఎస్ ప్రభుత్వంలో కాంగ్రెస్ నాయకుల ఫోన్లు ట్యాపింగ్ జరిగిందని టిపిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో సాక్షిగా ఆయన మంగళవారం జూ బ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో సిట్ అధికారుల ఎదుట వాంగ్మూలం ఇచ్చారు. అనంతరం మహేష్‌కుమార్ గౌడ్ మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీకి చెందిన వందలాది మంది నాయకుల ఫోన్లను చట్టానికి వ్యతిరేకంగా ట్యాప్ చేశారని మండిపడ్డారు. రాజకీ య నేతల ఫోన్లు ట్యాపింగ్ చేయడం హేయమైన చర్య అని విమర్శించారు. ఆనాటి సిఎం, కెటిఆర్‌లు సిగ్గుతో తలవంచుకోవాలని అన్నారు. ఏ రాజకీయ నేత, పార్టీ ఉండకూడదని.. తామే శాశ్వతంగా ఉండలనే చెడు ఆలోచనతో ఫోన్ ట్యాపింగ్‌కు తెరలేపారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ కదలికలు అన్నీ ట్రాక్ చేశారని మండిపడ్డారు. 2022 నుంచి కాంగ్రెస్ నాయకుల ఫోన్ ట్యాపింగ్ జరిగిందని చెప్పారు. 650 మంది కాంగ్రెస్ నాయకుల ఫోన్లు ట్యాపింగ్ జరిగిందని తెలిపారు. 2018 అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఓటమికి ఫోన్ ట్యాపింగే కారణమని పేర్కొన్నారు. ఎలాంటి అధికార హోదా లేని వ్యక్తికి అధికారాన్ని కట్టుబెట్టి తమ ఫోన్లను టాప్ చేయించారని ఆరోపించారు. నక్సలైట్ల సానుభూతిపరుల పేరుతో తమ ఫోన్లు టాప్ జరిగాయన్నారు. కెటిఆర్ ఇప్పుడు తాము నీతివంతులం, నిజాయితీపరులమని అంటున్నారని.. ఆయన సిగ్గుతో తలవంచుకోవాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫోన్ ట్యాపింగ్ దుర్మార్గపు చర్య అని, తమ ఫోన్లను ట్యాప్ చేసి రాజకీయ లబ్ధి పొందాలని చూశారని ఆరోపించారు. నిజాయితీ గల సిట్ అధికారులు ఈ వ్యవహారంపై దర్యాప్తు చేస్తున్నారని తెలిపారు. భవిష్యత్‌లో మరే ప్రభుత్వం కూడా ఇలాంటి దుశ్చర్యకు పాల్పడకుండా ఉండాలంటే ఈ కేసులో నిందితులకు శిక్ష పడాల్సిందే అని డిమాండ్ చేశారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో ఎవ్వరినీ ఉపేక్షించవద్దన్నారు. విచారణను సజావుగా జరిపి ఫోన్ ట్యాపింగ్‌కు పాల్పడిన వారికి శిక్ష పడేలా చూడాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. దేశ చరిత్రలో ఇంత మంది ఫోన్లు ట్యాప్ చేయడం ఇదే ప్రథమం అని పేర్కొన్నారు. హైకోర్టు, సుప్రీం కోర్టు ఈ కేసును తీవ్రంగా పరిగణించి నిందితులను శిక్షించాలని కోరారు. ఆనాటి నేతలు వారి అవసరాల కోసం రాజకీయ నాయకులు, జడ్జిలు, విలేకర్లలతో పాటు వారి హయాంలో పని చేసిన అధికారుల ఫోన్లను కూడా ట్యాప్ చేశారని

మిగతా 7లో..

# 600ఫోన్లు ట్యాపింగ్..

- సిట్ దర్యాప్తులో వెలుగులోకి వస్తున్న సంచలనాలు
- వైఎస్ షర్మిల కాల్స్ రికార్డు.. అన్నకు సమాచారం
- 2023 ఎన్నికలకు రెండు నెలల ముందు అత్యధికంగా ఫోన్లు ట్యాప్ అస్మదీయ, తస్మదీయ నేతలపైనా నిఘా
- ప్రతిపక్షనేతలు, రాజకీయ ప్రముఖులు, జర్నలిస్టులు సినీస్టార్ల ఫోన్లు ట్యాప్
- ఆ సమాచారంతోనే పొంగులేటి, రాజగోపాల్‌రెడ్డి డబ్బులు స్వాధీనం చేసుకున్నట్లు గుర్తించిన సిట్
- ట్యాపింగ్ కోసం ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేసిన ప్రభాకర్‌రావు



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రాష్ట్రం లో ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ దర్యా ప్తు కొనసాగుతోంది. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఫోన్ ట్యాపింగ్‌కు సంబంధించిన కేసులో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. 2023 ఎన్నికలకు రెండు నెలల ముందు అధిక సం ఖ్యలో ఫోన్లు ట్యాప్ చేసినట్టు సిట్ గు ర్తించింది. తెలుగు రాష్ట్రాల్లో మొత్తం వె య్యి మంది నేతల ఫోన్లు ట్యాప్ చేసిన ట్లు ఈ విచారణలో గుర్తించారు. రాష్ట్రం లో వెయ్యి మంది ఫోన్లను ట్యాప్ చేసిన ట్లు అధికారుల దర్యాప్తులో తేలినట్లు స మాచారం. అయితే ఇప్పటివరకు పూర్తి గా సాంకేతికంగా, శాస్త్రీయంగా విశ్లేషిం చి 600 ఫోన్లు ట్యాప్ చేసినట్లు దర్యాప్తు లో పోలీసులు నిర్ధారించినట్లు తెలిసిం ది. బాధితుల్లో జర్నలిస్టులు, సినీ, ప్రతిపక్ష నేతలు, రాజకీయ ప్రముఖులు, వ్యాపారులు ఉన్నారు. మావోయిస్టుల పేరు చెప్పి ట్యాపింగ్‌కు పాల్పడినట్లు సిట్ విచారణలో తేలింది. సాధారణ ఎన్నికల సమయంలో మావోయిస్టులు క్రియాశీలకంగా మారారని చెప్పి, వారి కదలికలపై నిఘాకు అనుమతి కోరినట్లు రివ్యూ కమిటీ ప్రభాకర్ రావు చెప్పినట్లు తెలిసింది. మావోయిస్టులకు సహకారం అందిస్తున్నారని మావోయిస్టుల సానుభూతిపరుల పేర్లతో ట్యాపింగ్ చేసినట్లు గుర్తించారు. రివ్యూ కమిటీకి మావోయిస్టుల పేర్ల మీద నెంబర్లను ప్రభాకర్ రావు ఇచ్చినట్లు తేలింది. హవాలా నిధులు మావోయిస్టులకు చేరవేస్తున్నారన్న సాకుతో వ్యాపారస్థుల నుంచి కోట్ల రూపాయిలు అనధికారికంగా స్వాధీనం చేసుకున్నట్లు గుర్తించారు. సాధారణంగా పోలీసులు నగదు, ఇతర వస్తువులు ఏదైనా అధికారికంగా స్వాధీనం చేసుకుంటే ట్రెజరీకి జమ చేసి న్యాయస్థానానికి సమాచారం అందజేయాల్సి ఉంటుంది. కానీ ఈ వ్యవహారంలో పూర్తిగా అనధికారికంగా కోట్ల రూపాయలు స్వాధీనం చేసుకుని తమ సొంత అవసరాలకు వినియోగించినట్లు సమాచారం.

అత్యంత గోప్యంగా షర్మిల ఫోన్లు ట్యాప్ : తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన నేతలపై ప్రధానంగా ఫోకస్ చేసి.. ఈ ఫోన్ ట్యాపింగ్ వ్యవహారానికి పాల్పడినట్లు తెలుస్తోంది. ఎపి పిసిసి చీఫ్ వైఎస్ షర్మిల ఫోన్లను సైతం ట్యాప్ చేసినట్లు సిట్ విచారణలో వెలుగులోకి వచ్చింది. ఆమె ఎవరెవరితో మాట్లాడుతున్నారు అందుకు సంబంధించిన ప్రతి అంశం తెలంగాణ ప్రభుత్వంలోని ఒక కీలక నేతకు సమాచారం చేరవేసి, ఆయన ద్వారా నాటి ఎపి సిఎం, ఆమె సోదరుడు వైఎస్ జగన్‌ను అప్రమత్తం చేసినట్లు సమాచారం. అత్యంత గోప్యంగా షర్మిల ఫోన్లు ట్యాప్ చేసినట్లు తెలిసింది. షర్మిల కోసం ప్రత్యేకంగా కోడ్ భాషను వినియోగించినట్లు సమాచారం. అయితే తన ఫోన్లు ట్యాప్ అవుతున్న విషయాన్ని వైఎస్ షర్మిల గుర్తించారు. అయితే ఫోన్ ట్యాపింగ్‌కు సంబంధించిన సమాచారం తన వద్ద ఉందని, ఈ అంశంపై బుధవారం స్పందిస్తానని ఆమె మీడియాకు వెల్లడించారు. ఫోన్ ట్యాప్‌కు గురైన ముఖ్యనేతలలో అప్పటి టిపిసిసి ఛీఫ్ రేవంత్‌రెడ్డి, అప్పటి పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్ గౌడ్, అప్పటి కాంగ్రెస్ వార్‌రూమ్ ఇంచార్జి మల్లురవి, ఎన్నికల వ్యూహకర్త సునీల్ కనుగోల్‌తోపాటు బిజెపి నేతలు ఈటల రాజేందర్, ధర్మపురి అరవింద్, రఘునందన్‌రావు ఉన్నట్లు తెలిసింది.

వాంగ్మూలం ఇస్తున్న ఫోన్ ట్యాపింగ్ బాధితులు : ఫోన్ ట్యాపింగ్ బాధితులు ఒక్కొక్కరుగా జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌కు వచ్చి వాంగ్మూలం ఇస్తున్నారు. అందులో భాగంగా టిపిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ మంగళవారం ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో సిట్ విచారణ అధికారుల ముందు హాజరయ్యారు. అలాగే గద్వాల కాంగ్రెస్ పార్టీకి చెందిన జిల్లా పరిషత్ మాజీ చైర్ పర్సన్ సరితా తిరుపతయ్య కూడా తమ వాంగూల్మం ఇచ్చారు. ఈ ట్యాపింగ్ వల్ల తాము ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొన్నామో సిట్ అధికారులకు వారు వివరించారు.

సిట్ విచారణలో బాధితులు చెప్పిన : వరాల మేరకు ప్రభాకర్‌రావుతో పాటు నలుగురు నిందితులను కూడా కలిపి విచారించాలని సిట్ భావిస్తోంది. ప్రతి రోజు ప్రభాకర్‌రావు తమకు బ్రీఫింగ్ ఇచ్చే వారని నలుగురు నిందితులు సిట్ అధికారులకు తెలిపారు. పోల్ - 2023 వాట్సాప్ గ్రూప్‌పై ప్రధానంగా ప్రభాకర్ రావును సిట్

మిగతా 7లో..

TIMES OF VARTHA (18-06-2025)M_nelgiri main pages (13-02).qxd 6/18/2025 6:29 AM Page 2

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
బుధవారం,
18-06-2025


## రైతు భరోసా పథకంలో నమోదు చేసుకోవాలి



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

రైతులందరూ రైతు భరోసా పథకంలో తమ వివరాలు నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ విస్తరణ అధికారి ముత్యం తిరుపతి మంగళవారం ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా నిధులు విడుదల కార్యక్రమాన్ని జూన్ 16 నుండి ప్రారంభించిందని తెలిపారు. గత యాసంగి నుండి ఇప్పటివరకు నూతనంగా పట్టాదారు పాస్ పుస్తకాలు పొందిన రైతులు, ఇదివరకే పట్టాదారు పాస్ పుస్తకాలు పొంది రైతు భరోసా లో నమోదు కాని రైతులు, బ్యాంక్ ఖాతా వివరాలు తప్పుగా నమోదైన రైతులు జూన్ 20 లోపు పట్టాదారు పాసు బుక్, ఆధార్ కార్డ్, బ్యాంక్ ఖాతా బుక్ జిరాక్స్ లతో పాటు తమ ఫోన్ నెంబర్ ను జతపరిచి, రైతు వేదికలో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

## ఆస్తి పన్నుల భువన్ సర్వేకు సహకరించండి

### పట్టణ మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 100 రోజుల కార్యచరణ కార్యక్రమంలో భాగంగా జూన్ 18 నుండి ఆగస్టు 01 వరకు ఆస్తి పనుల భువన్ సర్వే నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో భాగంగా ప్రజలందరూ వార్డు అధికారులకు, బిల్ కలెక్టర్ లకు, మున్సిపల్ సిబ్బందికి సహకరించాలని పట్టణ మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు మంగళవారం ప్రకటనలో కోరారు. అదేవిధంగా వ్యాపార వాణిజ్య సముదాయాల నిర్వహణదారులందరూ వారి దుకాణాల ట్రేడ్ లైసెన్స్ వెంటనే తీసుకోవాలని సూచించారు. లేనిపక్షంలో వారి దుకాణాలను తెలంగాణ పురపాలక చట్టం 2019 ప్రకారం సీజ్ చేయడం జరుగుతుందన్నారు.

## సూపర్వైజర్ వినోదిని ఆధ్వర్యంలో ఘనంగా బాల్య సంరక్షణ, విద్య




టైమ్స్ ఆఫ్ వార్త-గాంధారి

గాంధారి మండల కేంద్రంలోని తిప్పారం తండా గ్రామ పంచాయతీలో గల అంగన్వాడీ కేంద్రంలో (ఈసీసీఈ) డే ను సూపర్వైజర్ వినోదిని ఆధ్వర్యంలో అంగన్వాడీ టీచర్ శారద నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..(ఈసిసిఈ) డే అంగన్వాడీ కేంద్ర పరిధిలో గల సున్నా నుండి ఐదేళ్ల వయసు వరకు ప్రతి పిల్లవాడి పై వ్యక్తిగత శ్రద్ధ, ఆరోగ్య సంరక్షణ మరియు జీవన విధానంపై వారి వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తామని పర్యవేక్షకురాలు వినోదిని తెలిపారు. పుట్టినప్పటి నుండి ఎనిమిదేళ్ల వరకు పిల్లల సమగ్ర అభివృద్ధిపై దృష్టి పెడతామన్నారు. కేంద్రంలో ఆట ఆధారిత కార్యక్రమాల ద్వారా వారి శారీరక, మానసిక సామాజిక, అబిజ్ఞ మరియు సృజనాత్మక నైపుణ్యాలను పెంపొందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవి ప్రవీణ్ పిల్లలు వారి వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ శాఖ క్రీడా విజేతలను అభినందించిన ఎస్ ఈ రవీందర్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

ఈనెల 12 నుంచి 14 తేదీలలో హన్మకొండలో జరిగిన ఇంటర్ సర్కిల్ విద్యుత్ కబడ్డీ, బాల్ బాడ్మింటన్ టోర్నమెంట్ లో నిజామాబాదు జట్టు తృతీయ స్థానం సాధించిన సందర్భంగా క్రీడాకారులను నిజామాబాదు జిల్లా సూపరింటెండెంట్ ఇంజనీర్ ఆర్. రవీందర్ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడిఈ తోట రాజశేఖర్, గంగారాం, పుదరి గంగాధర్, ఏ. గోపి, సెక్రటరీ వి. ఉత్తమ్ సింగ్ కోశాధికారి వాగ్మారే దినేష్, మూర్తి, కబడ్డీ క్రీడాకారులు ఉన్నారు.

## ప్రాణ భయంతో బాల్కనీ నుంచి దూకిన విద్యార్థులు

గుజరాత్‌లో గతవారం జరిగిన ఘోర విమాన ప్రమాదం యావత్ దేశాన్ని దిగ్భ్రాంతికి గురి చేసింది. అహ్మదాబాద్ నుంచి టేకాఫ్ అయిన ఎయిరిండియా విమానం క్షణాల్లో కుప్పకూలిన సంగతి తెలిసిందే. ఈ దుర్ఘటనకు సంబంధించి తాజాగా మరో వీడియో బయటికొచ్చింది. ఈ ప్రమాదం జరిగిన భవనం లోని విద్యార్థులు ప్రాణభయంతో బాల్కనీ నుంచి కిందకు దూకిన దృశ్యాలవి. జూన్ 12 మధ్యాహ్నం లండన్ వెళ్లేందుకు అహ్మదాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి టేకాఫ్ అయిన ఈ విమానం కాసేపటికే విమానాశ్రయం సమీపంలో ఉన్న బీజే మెడికల్ కాలేజీ హాస్టల్‌పై కుప్పకూలిన సంగతి తెలిసిందే. దీంతో ఈ భవనం లోని విద్యార్థులు భయాందోళనలకు గురయ్యారు.

## ఏఐటియుసి ని విమర్శిస్తే కార్మికులు సహించరు

టైమ్స్ ఆఫ్ వార్త , మందమర్రి:-



సింగరేణి కార్మిక హక్కుల కోసం పోరాడుతున్న సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్(ఏఐటియుసి) విమర్శిస్తే కార్మికులు సహించరని యూనియన్ బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు భీమనాథుని సుదర్శన్, బ్రాంచ్ జాయింట్ కార్యదర్శి కంది శ్రీనివాస్ లు తెలిపారు. మంగళవారం ఏరియాలోని ఏరియా వర్క్ షాప్ లో వర్క్ షాప్ యూనియన్ పిట్ కార్యదర్శి ప్రభాకర్ శర్మ అధ్యక్షతన నిర్వహించిన ద్వార సమావేశానికి వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాష్ట్ర మైనింగ్, కార్మిక, ఉపాధి కల్పన శాఖ మంత్రిగా నూతనంగా ప్రమాణస్వీకారం చేసి, జూన్ 15న మొట్టమొదటిసారిగా ఏరియాకు విచ్చేసిన స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామిని యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య ఆధ్వర్యంలో యూనియన్ నేతలు మంత్రి వివేక్ ను మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాతో ఘనంగా సన్మానించి, కార్మికుల చిరకాల స్వప్నమైన సొంతింటి కలను సాకారం చేయాలని, పెర్క్స్ పై ఐటి రద్దు చేయాలని కోరడం జరిగిందన్నారు. స్పందించిన మంత్రి వివేక్ తన ఎన్నికల హామీల్లో సైతం కార్మికుల సొంతింటి కల ఉందని, ఖచ్చితంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మాట్లాడి, కార్మికుల సొంతింటి కలను సాకారం చేస్తానని చెప్పడం జరిగిందన్నారు. ఈ విషయం మీడియాలో రావడంతో జీర్ణించుకోలేని ఐఎన్టీయూసీ నాయకులు తమ ఉనికిని చాటుకోవడం కోసం ద్వార సమావేశాలలో ఏఐటియుసి ని విమర్శించడం అంటే ఆకాశం పై ఉమ్మేసినట్టే అని తెలిపారు. కార్మికుల సమస్యలు స్ట్రక్చర్ సమావేశాల్లో మాట్లాడి, పరిష్కారం చేస్తూ, సమస్యల పరిష్కారంలో యాజమాన్యం మొండి వైఖరి అవలంబిస్తే, కార్మికులందరితో నిరసన కార్యక్రమాలు చేసైనా సాధించే సంఘం ఏఐటీయూసీ అని స్పష్టం చేశారు. కేవలం వాట్సాప్, సోషల్ మీడియాలో ప్రచారం చేసుకునే ఐఎన్టీయూసీ నాయకులు ఇకనైనా ఏఐటియుసి ని విమర్శించడం మాని, కార్మిక సమస్యల సాధనపై దృష్టి సారించాలని సూచించారు. అనవసరంగా ఏఐటియుసిని విమర్శిస్తే అబాసపాలు కావడమే తప్ప సాధించేది ఏమీ లేదని హితవు పలికారు. నిజంగా ఐఎన్టీయూసీ నాయకులు తమ చిత్తశుద్ధి నిరూపించుకోవాలంటే రాష్ట్ర ప్రభుత్వం సింగరేణికి బకాయి పడ్డ సుమారు 45 వేల కోట్ల రూపాయలను కాంగ్రెస్ ప్రభుత్వంచే సింగరేణికి ఇప్పించి, కార్మికుల చిరకాల స్వప్నమైన సొంతింటి కలను సాధించి, పెర్క్స్ పై ఐటి మాఫీ చేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ వర్క్ షాప్ వర్క్ మెన్ ఇన్స్పెక్టర్ ముల్కలపల్లి వెంకటేశ్వర్లు, తోట వెంకటస్వామి, ఏరియా నాయకులు సోమిశెట్టి రాజేశం, ఎగ్గెట్టి రాజేశ్వరరావు, పెద్దపల్లి బానయ్య, టేకుమట్ల తిరుపతి, గాండ్ల సంపత్, మర్రి కుమార్, కే ఓదేలు, కలువల శ్రీనివాస్, పారిపెల్లి రాజేశం, కన్నం వేణు లు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలి





### పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

ప్రజలందరూ తప్పనిసరిగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని, అదేవిధంగా ప్రతి ఒక్కరికి ట్రాఫిక్ నియమాలపై అవగాహన కలిగి ఉండాలని పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్ తెలిపారు. మంగళవారం పట్టణ పోలీస్ ఆధ్వర్యంలో పట్టణంలోని సింగరేణి ఉన్నత పాఠశాల విద్యార్థులతో కలిసి పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట ట్రాఫిక్ నియమాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ రాజశేఖర్ విద్యార్థులకు ట్రాఫిక్ పోలీసులు నిర్వర్తించే విధులను వివరించి, విద్యార్థులచే ట్రాఫిక్ నియంత్రణ నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు ట్రాఫిక్ నియమాలు, హెల్మెట్ ధరించడం వల్ల కలిగే ప్రయోజనాలు, మైనర్ డ్రైవింగ్ వల్ల ఎదురయ్యే నష్టాలు వంటి కీలక అంశాలపై సమగ్ర అవగాహన కల్పించారు. ఈసందర్భంగా హెల్మెట్ ధరించి ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనదారులకు విద్యార్థులచే పండ్లను అందజేశారు. ఈసందర్భంగా ఎస్ఐ ఎస్ రాజశేఖర్ మాట్లాడుతూ, వినూత్న పద్ధతిలో ట్రాఫిక్ భద్రతపై ప్రజల్లో మరింత అవగాహన పెంపొందించే ప్రయత్నం చేశామన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఏఎస్ఐ మల్లేష్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజల వద్దకే రెవెన్యూ నినాదంతో రాష్ట్రవ్యాప్తంగా భూభారతి

- ముదిగొండ మండలంలో నేటితో విజయవంతంగా పూర్తి అయిన రెవిన్యూ సదస్సులు
- ఈ నెల 20 వరకు తహాశీల్దార్ కార్యాలయంలో భూ భారతి దరఖాస్తులు స్వీకరిస్తాం
- తహాశీల్దార్ సునీతా ఎలిజబెత్



టైమ్స్ ఆఫ్ వార్త-ముదిగొండ

భూ భారతి రెవిన్యూ సదస్సులలో భాగంగా ముదిగొండ మండలం వెంకటాపురం గ్రామ పంచాయితీ లో తహాశీల్దార్ సునీతా ఆధ్వర్యంలో నిర్వహించిన రెవిన్యూ సదస్సు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం తీసుకున్న అనాలోచిత నిర్ణయాల వల్ల రైతులు భూ సమస్యల్లో చిక్కుకున్నారు. రెవెన్యూ వ్యవస్థలో ఆ రోజుల్లో జరిగిన తప్పిదాలను సరిదిద్ది, భూ పరిపాలనను ప్రజలకు సమీపంగా తీసుకెళ్తున్నాం. ఈ లక్ష్యంతో ఏప్రిల్ 14న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భూభారతి చట్టాన్ని ప్రారంభించారు. పైలట్ ప్రాజెక్ట్‌గా జిల్లాకో మండలంలో ఈ చట్టాన్ని అమలు చేశాం. ఇప్పుడు జూన్ 3 నుంచి 20 వరకు 'ప్రజల వద్దకే రెవెన్యూ' నినాదంతో రాష్ట్రంలోని మిగిలిన మండలాల్లో సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ప్రతి రెవిన్యూ గ్రామానికి తహసీల్దార్ నేతృత్వంలో ఒక బృందం వెళ్ళి, ప్రజల నుంచి భూ సమస్యలపై దరఖాస్తులు స్వీకరించి, వాటిని పరిష్కరిస్తుందని చైర్మన్ వివరించారు.పైలట్ మండలాల్లో 55,000 దరఖాస్తులు రావడం భూ సమస్యల తీవ్రతను చూపిస్తుంది. ఇప్పటివరకు వచ్చిన దరఖాస్తుల్లో 60% సమస్యలను పరిష్కరించాం. అధికంగా సాదాబైనామా సంబంధిత దరఖాస్తులు ఉన్నాయి. ఈ దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నట్లు అని ఆయన చెప్పారు.ఈ కార్యక్రమంలో తహాశీల్దార్ సునీతా ఎలిజబెత్,రెవిన్యూ ఇన్స్పెక్టర్ వహీదా సుల్తానా,జూనియర్ అసిస్టెంట్లు జ్యోతి రవీంద్ర,అబ్బాస్, నాగుల్ మీరా,గ్రామ పంచాయితీ సెక్రటరీ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కోట దుర్గమ్మ ఆలయ ప్రాంగణంలో అన్నప్రసాద వితరణ మహోత్సవం..



టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడ:

బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రంలోని కోటగల్లి ప్రాంతంలో కొలువుదీరిన శ్రీ కోట దుర్గమ్మ ఆలయ ప్రాంగణంలో మంగళవారం నాడు అమ్మవారి భక్తుడు బాసం అనురాధు సంతోష్ దంపతుల ఆర్థిక సౌజన్యంతో అన్న ప్రసాద వితరణ మహోత్సవాన్ని నిర్వహించారు. అంతకుముందు అమ్మవారి మూలవిరట్టుకు జలాభిషేకం' పంచామృత అభిషేకం చేపట్టి అందంగా అలంకరించి ధూప, దీప, నైవేద్యాలు సమర్పించి, హారతులు ఇచ్చారు.అనంతరం మహిళలచే సామూహిక కుంకుమార్చన మహోత్సవం చేపట్టారు.విష్ణు సహస్రనామం,లలిత సహస్రనామం, సామూహికంగా పట్టించారు. సాయంత్రం పల్లకి సేవ, రాత్రి భజన చేపట్టి, భక్తులకు అల్పాహారం అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ కోట దుర్గమ్మ ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షుడు పత్తి శ్రీకాంత్, అధ్యక్షుడు ఉప్పరి లింగం తో పాటు ప్రతినిధులు బాసం కాశీనాథ్, శ్రీనివాస్, కోటగిరి రవితోపాటు ఆలయ కమిటీ ప్రతినిధులు, అమ్మవారి భక్తులు,కాలనీవాసులు, మహిళలు, హిందూ బంధువులు, పాల్గొన్నారు.

## వివిధ గ్రామాల్లో పర్యటించిన మధిర వ్యవసాయ సంచాలకులు ఎస్.విజయ్ చంద్ర



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

మంగళవారం రోజున సహాయ వ్యవసాయ సంచాలకులు మధిర ఎస్ విజయ్ చంద్ర చింతకాని మండలంలోని వివిధ గ్రామాల్లో పర్యటించడం జరిగింది ఇందులో భాగంగా నాగిలిగొండ, నేరడ, లచ్చగూడెం గ్రామాల్లో పత్తి మరియు పెసర పంటలను పరిశీలించడం జరిగింది అధిక సాంద్రత గల పత్తి( హైడెన్సిటీ కాటన్) పంటను లచ్చగూడెం గ్రామంలోని కొప్పులు గోవిందరావు పత్తి పంటను పరిశీలించడం జరిగింది.నాటే దూరం సాంప్రదాయ పద్ధతి:120% 60 సెం.మీ.హైడెన్సిటీ పద్ధతి:60 % 15 సెం.మీ.75 % 15 సెం.మీ. (అయితే ట్రాక్టర్ మొక్క మధ్య వెళ్లే దూరం) గురించి, సాగు విధానం, ఎరువుల నిర్వహణ, నీటి యాజమాన్య% తెగుళ్ళ నియంత్రణ గురించి వివరించడం జరిగింది. అధిక సాంద్రత గల పత్తి వేయడం వలన ప్రతి మొక్కలు ఒక ఎకరానికి సుమారుగా 77,000 రావడం జరుగుతుందని వివరించడం జరిగింది. దీనిద్వారా మామూలుగా సాగు చేసే పద్ధతి కంటే రెండు నుండి మూడు క్వింటాలు అధిక దిగుబడి పొందవచ్చునని వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎస్ మానస , వ్యవసాయ విస్తరణ అధికారి వి రాము, ఆత్మ డైరెక్టర్ కొప్పుల గోవింద్ , రైతులు పాల్గొనడం జరిగింది.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
బుధవారం,
18-06-2025
3

## ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలి

### పి డి ఎస్ యు రాష్ట్ర కార్యదర్శి జి. సురేష్



టైమ్స్ ఆఫ్ వార్తా - సదాశివనగర్

ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పిడిఎస్యు ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లా కేంద్రంలోని జిల్లా విద్యాశాఖ కార్యాలయం ఎదురుగా ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలని నిరసన తెలపారు. ఈ సందర్భంగా పి డి ఎస్ యు రాష్ట్ర కార్యదర్శి జి. సురేష్ మాట్లాడుతూ.. ఈ విద్యా సంవత్సరం జిల్లా వ్యాప్తంగా కార్పోరేట్, ప్రైవేట్ పాఠశాలలు ప్రారంభమయ్యాయి. విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులే పాఠశాలల వద్దకు వెళ్లి వారి యొక్క పిల్లల పేర్లను నమోదు చేసు కోవాల్సింది పోయి పాఠశాలల నుండే టీచర్లు ప్రతి ఇంటికి వెళ్లి వారి యొక్క పాఠశాలకు సంబంధించిన రంగురంగుల కరపత్రాలను ఇళ్లలో ఇచ్చి మా పాఠశాలలో చేరండి అని అడిగే పరిస్థితి వచ్చింది. బడులు అనేవి ఈ కాలంలో పెట్టుబడులుగా మారాయి. విద్యాబుద్ధులు నేర్పాల్సిన ఉపాధ్యాయులు ఇళ్లల్లో తిరగడం సరైన పద్ధతి కాదన్నారు. ముఖ్యంగా పాఠశాలలు అడ్మిషన్ ఫీజు పేరిట 3000 నుండి ఇంకా అదనంగా ఫీజులు తీసుకుంటున్నారు. పాఠశాలలో పుస్తకాలు అమ్మవద్దని నిబంధనలు ఉన్నా కానీ పాఠశాల ప్రాంగణంలోనే పుస్తకాలు అమ్ముతున్నారన్నారు. ముఖ్యంగా అపార్ట్మెంట్లలో జిల్లా కేంద్రంలో పాఠశాలలు నడుపుతున్నారు. ఏమైనా ప్రమాదం జరిగినా విద్యార్థులు తప్పించుకోవడానికి ఎలాంటి సౌకర్యాలు ఉండవు. ఇవన్నీ పోను మౌలిక వసతులు కల్పించకుండానే వేలాదిగా రూపాయలు ఫీజుల రూపంలో వసూలు చేస్తున్నారు. ఈ ఫీజులు నిర్ణయించుకోవడానికి ఒక గవర్నర్ బాడీ ప్రతి పాఠశాలలో ఉంటుంది. ఈ గవర్నర్ బాడీలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు ఒక సీనియర్ సిటిజెన్ ఎంఈఓ తదితరులతో కలిసి గవర్నర్ బాడీ ఉండాలి. కానీ ఆ యొక్క పాఠశాలకు సంబంధించిన సభ్యులతోనే గవర్నర్ బాడీ ఏర్పాటు చేసుకొని ఫీజులను నిర్ణయించుకుంటున్నారు ఇది విద్య హక్కు చట్టానికి విరుద్ధం ఫీజుల నియంత్రణ చట్టాన్ని జిల్లా విద్యాశాఖ అధికారి అమలు పరచాలి లేనిచో విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సాయికుమార్,శేఖర్ ,ప్రశాంత్,రాకేష్ పాల్గొన్నారు.

## ఘనంగా ఇంక్లూషివ్ డే దివ్యాంగ విద్యార్థి ప్రవీణ్‌కు సన్మానం

### మండల విద్యాశాఖ అధికారి శ్రీహరి

టైమ్స్ ఆఫ్ వార్త -గాంధారి





గాంధారి మండల కేంద్రంలోని భవిత కేంద్రంలో ప్రో. జయశంకర్ బడి బాటలో భాగంగా(ఇంక్లూషివ్ ఎడ్యుకేషన్ డే) ఘనంగా నిర్వహించినట్లు మండల విద్యాశాఖ అధికారి శ్రీహరి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారీ శ్రీహరి , ప్రత్యేక విద్య బోధకులు శ్రీనివాస్,విజయ్,ప్రత్యేక ఉపాధ్యాయుడు పెంటయ్య,సాయన్న మరియు ఫిజియోథెరపిస్ట్ సారిక దివ్యంగా పిల్లలు వారి తల్లితండ్రులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి శ్రీహరి మాట్లాడుతూ.. కేంద్రంలోనీ భవిత సెంటర్లో అందిస్తున్న సేవలు ఫిజియోథెరపీ ఉపకరణాలు పరికరాలు వినియోగించుకోవాలని ముఖ్యముగా దివ్యాంగ పిల్లల్ని గుర్తించి వెంటనే పునరావాస కార్యక్రమాలు అందించాలని తెలియజేయడం జరిగింది అని తెలిపారు. ప్రభుత్వం వారానికి 2 సార్లు ఫిజియోథెరపీ నిర్వహిస్తుంది అని స్థానిక భవిత కేంద్రాలలో వాటిని నిర్వహిస్తారని తెలియజేయడం జరిగింది అని అన్నారు.2025మార్చి లో జరిగిన 10వ తరగతి పరీక్షలలో ఉత్తీర్ణుడైన్ కె.ప్రవీణ్ దివ్యంగా విద్యార్థిని సన్మానించడం జరిగింది అతనిని స్థానిక జూనియర్ కళాశాలలో చేర్పించడం జరిగిందని ఆయన తెలిపారు.తల్లితండ్రులు ఉపాధ్యాయుల ప్రోత్సహిస్తే దివ్యంగ విద్యార్థులు కూడా అన్ని రంగాల్లో రాణిస్తారని వారికి సరియైన సౌకర్యాలు కల్పించి ప్రభుత్వం అందించే సేవలతో ప్రతి ఒక్కరికి విద్యను అందించాలని అది అందరి బాధ్యతగా గుర్తించి ప్రతి ఒక్కరిని పాఠశాలలో చేర్పించి విద్యావంతులుగా తీర్చిదిద్దే ఉద్దేశంతో బడి బాట నిర్వహిస్తున్నాం అని తెలియజేశారు.

## మూఢనమ్మకాలను నమ్మవద్దు

### కాసీపేట ఎస్ఐ వి ప్రవీణ్ కుమార్

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

ప్రజలు ఎవరు ఎటువంటి మూఢనమ్మకాలను నమ్మవద్దని, అటువంటి వాటికి భయపడవద్దని జిల్లాలోని కాసీపేట ఎస్సై వి ప్రవీణ్ కుమార్ మంగళవారం ప్రకటనలో తెలిపారు. పోలీస్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పోలీసుల ఆధ్వర్యంలో పోలీస్ కళా బృందం వారు అవగాహనా కల్పిస్తూ, మూఢ నమ్మకాలతో మానసిక శారీరక, రుగ్మతలకు గురికాకుండా ప్రజలలో చైతన్యం తీసుకురావడం జరుగుతుందని తెలిపారు. ప్రస్తుత సమాజం శాస్త్ర సాంకేతిక రంగాలలో అభివృద్ధి చెందుతున్న నేటి రోజుల్లో సైతం మూర్ఖత్వం, నిరక్షరాస్యత, వెనుకబాటుతనం, తరతరాలుగా వస్తున్న ఆచారాలు, సంప్రదాయాల కారణంగా కొంతమందిలో మూఢనమ్మకాల ప్రభావం అధికంగా ఉందని, నేటి హైటెక్ సమాజంలోనూ క్షుద్ర పూజలు ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మంత్ర తంత్రాలు, గుప్త నిధుల పేరుతో క్షుద్ర పూజలు, చేతబడి, బాణామతి వంటి మూఢనమ్మకాలు ఇంకా ప్రజలను వేధిస్తూనే ఉన్నాయని తెలిపారు. మూఢనమ్మకాలపై ప్రభుత్వ యంత్రాంగం, స్వచ్ఛంద సంస్థలు అవగాహన కల్పిస్తున్నప్పటికీ మారుమూల గ్రామాల్లో వున్న ప్రాంతంలో ఇవి కొనసాగుతూనే ఉన్నాయననూ. గ్రామశివార్లలో నల్లకోడి, దీపపు ఒత్తులు, కొబ్బరికాయలు, ముగ్గుపిండి, పసుపు ,కుంకుమ, నిమ్మకాయలు, జీడిగింజలు వంటి సామగ్రితో పూజలు చేయడం, అదేవిధంగా మంత్రగాళ్లు, గురువులు గా చెప్పుకొనే వారు వారి ఇంటిలోనే దేవత విగ్రహాలు లేదా ఫొటోల వద్ద ప్రత్యేక పూజలు చేసి, జంతు బలి ఇవ్వడం నేటికి సమాజంలో జరుగుతూనే ఉన్నాయని తెలిపారు. కొంతమంది తమ అనారోగ్య సమస్యలు తగ్గించుకోవడానికి, తమకు గిట్టని వారిని ఇబ్బందులకు గురిచేయడానికి ఇలాంటివి చేస్తుంటారని, తమ సమస్యలు పరిష్కారమైతే డబ్బులు, బియ్యం, మేకలు, పశువులను బహుమతిగా ఇస్తుంటారన్నారు. అదేవిదంగా తమ కుటుంబంలో ఎవరైనా చనిపోయినా, తీవ్ర అనారోగ్యానికి గురైనా, ఆర్థికంగా నష్టపోయిన ఇందుకు ఇతరుల చేతబడి చేయడమే కారణమంటూ నిందిస్తూ ఉంటాన్నారని. ఇలాంటివి ప్రజలు నమ్మవద్దని కోరారు. కాసీపేట మండలంలో ఎలాంటి క్షుద్ర పూజలు జరగడం లేదని, ప్రజలు ఎవరు కూడా ఇలాంటి మూఢనమ్మకాలను నమ్మవద్దని సూచించారు. ఎవరైనా రాత్రి పూట అనుమానస్పదంగా తిరుగుతున్న, ఇలాంటివి చేస్తున్న వారు ఎవరైనా తెలిసిన వెంటనే పోలీసులను సంప్రదించగలరని లేదా డయల్ 100 కు కాల్ చేయాలన్నారు. వారి పైన చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

## ఆకాశం వైపు ఆశగా చూపు... భూమిలోకి ధైర్యంగా విత్తనం!



### గాంధారి రైతన్నల రుతుపవనాలతో జూదం

టైమ్స్ ఆఫ్ వార్త-గాంధారి



గాంధారి మండల కేంద్రం మరియు చుట్టుపక్కల గ్రామాల్లోని రైతులు మొక్కజొన్న విత్తనాలు నాటడంలో నిమగ్నమై ఉన్నారు. గత రెండు రోజులుగా వర్షం పడకపోవడంతో, పొలాల్లో విత్తనాలు వేసేందుకు ఇదే అనువైన సమయంగా భావిస్తున్నారు. అయితే, భవిష్యత్తులో సరైన సమయానికి వర్షాలు పడతాయో లేదోనని వారు ఆందోళన చెందుతున్నారు. ఇది వారి పంట భవిష్యత్తుపై నెలకొన్న అనిశ్చితిని సూచిస్తుంది. ఈ ప్రాంతంలో వ్యవసాయం ప్రధానంగా వర్షాధారితం అంటే రైతులు రుతుపవనాలపై ఎక్కువగా ఆధారపడతారు. మొక్కజొన్న పంటకు విత్తనం వేసిన తర్వాత మొలక దశలో మరియు కంకి ఏర్పడే దశలో నీరు చాలా అవసరం ఉంటుందని రైతులు తెలిపారు. ప్రస్తుతం వర్షాలు లేని తడి,పొడి నేలలో విత్తనాలు వేయడం ద్వారా రైతులు రాబోయే వర్షాలను సద్వినియోగం చేసుకోవాలని చూస్తున్నారు. విత్తనం వేసిన వెంటనే వర్షం పడితే అది మొలకొత్తడానికి బాగా సహాయపడుతుంది. ఒకవేళ విత్తనాలు వేసిన తర్వాత సరైన సమయానికి వర్షాలు పడకపోతే విత్తనాలు మొలకెత్తవు లేదా మొలకెత్తిన పంట ఎండిపోయే ప్రమాదం ఉంది అని రైతులు వాపోతున్నారు. రైతన్నలకు ఆర్థికంగా తీవ్ర నష్టాన్ని కలిగిస్తుంది. విత్తనాలు ఎరువులు కూలీల కోసం పెట్టిన పెట్టుబడి వృధా అవుతుందని ఆవేదన చెందుతున్నారు. రైతులు వాతావరణ సూచనలను గమనిస్తూ తమ అనుభవంతో వ్యవసాయ పనులను వేసుకుంటారు. అందుకే రెండు రోజులు వర్షం లేకపోవడాన్ని వారు విత్తనాలు వేయడానికి ఒక అవకాశం గా తీసుకున్నారు. రాబోయే రోజుల్లో మంచి వర్షాలు కురిస్తే గాంధారి రైతుల శ్రమ ఫలించాలని వాన దేవుణ్ణి ప్రార్థిస్తున్నారు.

## ప్రభుత్వ అనుమతి లేని ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించ వద్దు..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ నియోజకవర్గం కోటగిరి మండల కేంద్రంలో గుర్తింపు లేని ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థి, విద్యార్థినీలను చేర్పిస్తే పిల్లలు ఇబ్బందుల పాలవు తారని ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సోంపుర్ పోచిరాం తల్లి దండ్రుల కోరారు. పోచీరాం మాట్లాడుతూ అనుమతి ఉన్న ప్రైవేట్ పాఠశాలలో విద్యార్థులను చేర్పించాలని తల్లిదండ్రులకు సూచించారు. ప్రైవేట్ పాఠ శాలల్లో అధిక ఫీజులు ముక్కు పిండి మరి వసూలు చేస్తున్నారని కొంత మంది పిల్లల తల్లి దండ్రులు కూలీనాలీ చేసుకుని ప్రైవేట్ బడిలో పిల్లలను పంపిస్తున్నారని వారిని దృష్టిలో పెట్టుకొని ప్రైవేట్ విద్యాసంస్థలు, స్కూల్ యజమానులు, గవర్నమెంట్ మెనూ ప్రకారం స్కూల్ ఫీజులు తీసు కోవాలని డిమాండ్ చేశారు.

## మంత్రి సీతక్క ని కలిసిన జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు..



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

ఉమ్మడి నిజామాబాద్ జిల్లా నూతన ఇన్ ఛార్జి మంత్రిగా నియమింపబడ్డ రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణా భివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు ధనసరి అనసూయ (సీతక్క )ని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు పీఆర్ రోడ్స్ కు అదనపు నిధులు కేటాయించాలని, నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని మంత్రి సీతక్క ని కోరడం జరిగింది.

## మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

ప్రజలు మత్తు పదార్థాలకు అలవాటు పడి జీవితాలను పాడు చేసుకోవద్దని కోటగిరి ఎస్సై సునీల్ కుమార్ సూచించారు. మత్తు పదార్థాలు, సైబర్ క్రైమ్ పై మండలంలోని కొత్తపల్లి గ్రామంలో మంగళవారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అపరిచిత వ్యక్తులు ఫోన్ చేస్తే ఓటిపిలు చెప్పవద్దన్నారు. బైకులు నడిపితే తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, త్రిబుల్ రైడింగ్ చేయవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ప్రజలు, తదితరులు, పాల్గొన్నారు.



## శబరిమలలో అయ్యప్పను దర్శించుకున్న ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్

టైమ్స్ ఆఫ్ వార్త -గాంధారి



కేరళ రాష్ట్రంలోని శబరిమలలో బంగారు కోవెలలో కొలువై ఉన్న కలియుగ దైవం ధర్మశాస్త్ర శ్రీశ్రీశ్రీ అయ్యప్ప స్వామిని మంగళవారం తెల్లవారుజామున ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్ మోహన్ రావు తన తనయుడు కార్తీక్ రావు తో కలిసి, దర్శించుకున్నట్లు కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ.. దాదాపు 7 కిలోమీటర్లు చిన్నపాదం కొండ కాలి నడకతో వెళ్లి దర్శించుకున్నారు .కేరళ ట్రావెన్ కోర్ సంస్థనం అధికారులు ప్రోటోకాల్ ప్రకారం దర్శనం కల్పించారు. సోమవారం రాత్రి శబరిమల కొండకు కాలినడకన చేరుకున్న ఎమ్మెల్యే రాత్రి స్వామి వారిని ఒక్కసారి దర్శించుకుని, మళ్లీ సుప్రభాత సేవలో ఎమ్మెల్యే అయ్యప్పను దర్శించుకున్నారు. అక్కడినుండి మళ్లీ కాలినడకనే కొండ దిగి అయ్యప్ప స్వామి పెరిగిన ప్రాంతం అయిన పండాలని రాజ్యానికి వెళ్లి అక్కడి నుండి హైదరాబాద్ తిరుగు ప్రయాణం అయ్యారని కాంగ్రెస్ నాయకులు తెలిపారు.

## వంకాయలపాటి సీతయ్య ట్రస్టు చే తల్లిదండ్రులకు సన్మానం



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

ప్రాథమిక పాఠశాల నాగులవంచ ప్రాథమిక పాఠశాల, బాలికల ప్రాథమిక పాఠశాల నాగులవంచ పాఠశాలల్లో బడిబాట లో బాగంగా నూతనంగా నమోదైన విద్యార్థుల తల్లిదండ్రులను వంకాయలపాటి సీతయ్య ట్రస్టు నిర్వాహకులు వంకాయలపాటి సత్యనారాయణరావు చే ఘనంగా సత్కరించటం జరిగినది.ఈ సత్కార కార్యక్రమం ప్రధానోపాధ్యాయులు వలపర్ల కృష్ణ అధ్యక్షతన జరగగా ముఖ్య అతిధిగా కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కనపర్తి వెంకటేశ్వర్లు పాల్గొని ఇటువంటి వినూత్న కార్యక్రమానికి రూపకల్పన చేసి ఘనంగా నిర్వహించిన వారికి అభినందనలు తెలియజేసారు.కార్యక్రమం యొక్క విశిష్టతను ప్రధానోపాధ్యాయులు కృష్ణ వివరించారు.ఇందులో బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయులు హనుమంతరావు, ఉపాధ్యాయినులు .శైలజ, సుజాత, విజయ,విద్యార్థులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొనడం జరిగినది.

## టిజిటి సైన్స్ పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం



టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడ:

బాన్సువాడ మండలం కొత్త బాద్ గ్రామంలోని తెలంగాణ మోడల్ స్కూల్, జూనియర్ కళాశాలలో ఆరు, ఏడు, ఎనిమిది, తరగతులకు సైన్స్ బోధన కోసం టీజీటీ సైన్స్ పోస్ట్ కు దరఖాస్తు లు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ కమల్ కిషోర్ పవర్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బి.ఎడ్, టి ఈ టి, బి ఎస్ సి సైన్స్, అర్హతలు, అనుభవమున్న అభ్యర్థులు రెజ్యూమ్ సర్టిఫికెట్లతో టీజీఎంఎస్ కొత్త బాద్ లో డెమోక్లాస్కు హాజరుకావాలని ఆయన సూచించారు. ఈ సదవకాశాన్ని ఆసక్తి అర్హత కలిగిన అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు .

## బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్ కూతురు వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు



టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడ:

దుబాయ్ లో బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్ కూతురు వివాహానికి హాజరైన నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే గణేష్ బిగాల ,రాజ్యసభ సభ్యులు సురేష్ రెడ్డి , ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి ,మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ ,జీవన్ రెడ్డి ,ఏనుగు రవీందర్ రెడ్డి తోపాటు తదితరులు ఉన్నారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
బుధవారం,
18-06-2025


# పేదల జీవితాలతో చెలగాటం ఆడుతున్న పాలక ప్రభుత్వాలు

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-




కేంద్రంలోని బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం, రాష్ట్రంలోని కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం పేదల జీవితాలతో చెలగాటమాడుతున్నాయని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం (ఏఐఏడబ్ల్యూయు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకట్రాములు, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బొప్పని పద్మ లు ఆరోపించారు. మంగళవారం జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలో సంఘం నాయకురాలు ఎం జయ అధ్యక్షత నిర్వహించిన జిల్లా కమిటీ సమావేశానికి వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఇల్లు లేని అర్హులైన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని చెప్పి రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆచరణలో పేదలందరికీ ఇల్లు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఆరోపించారు. ఊరికి ఐదు, పది ఇండ్లు ఇచ్చి చేతులు దులుపుకోవడం జరుగుతుందని, ఇదే నా ప్రతి పేద కుటుంబానికి ఇల్లు ఇచ్చే విధానమని ప్రశ్నించారు. కేంద్రంలోని బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం అండతో అటవీశాఖ అధికారులు జిల్లాల్లో తాత ముత్తాల నుంచి భూములు సాగు చేసుకునే రైతులను సాగు చేయనివ్వకుండా, బెదిరించడం, అక్రమ కేసులు పెట్టడం, భూములు గుంజుకోవడం చేస్తున్నారని ఆరోపించారు. పేదల చేతుల్లో ఉన్న కాస్త భూములను సైతం వారి చేతుల్లో లేకుండా చేస్తున్నారన్నారు. జిల్లాలో ఉపాధి హామీ పనులు చేసిన కూలీలకు ఐదు నెలలుగా కూలీ డబ్బులు చెల్లించలేదని, ప్రభుత్వాలే కూలీలకు వేతనాలు చెల్లించకపోవడం సిగ్గుచేటు అన్నారు. ఈ సమస్యలపై జిల్లాలో భారీ పోరాట కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర నాయకులు కనికరపు అశోక్, భూతం సారంగపాణి, జిల్లా కార్యదర్శి కనికరం అశోక్, తెలంగాణ రైతు సంఘం (ఏఐకేఎస్) జిల్లా అధ్యక్షుడు సంకె రవి, నాయకులు దాగం రాజారాం, గంధం రాకలింగు, ఎస్కే అబ్దుల్లా, సిడం సమ్మక్క, ఏల్పుల శంకర్, రాటెంకి వెంకటి, పరమేష్, బాదిరావు, ఆకుల రవి, కావిరి రవి, బొల్లం రాజేశం లు పాల్గొన్నారు.

## సింగరేణి ఉన్నత పాఠశాల స్వర్ణోత్సవాల థీమ్ సాంగ్ ఆవిష్కరణ




టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

పట్టణంలోని సింగరేణి ఉన్నత పాఠశాల జూన్, 2025 నాటికి 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న తరుణంలో నిర్వహిస్తున్న స్వర్ణోత్సవాల వేడుకలకు సంబంధించి థీమ్ సాంగ్ ను ఆవిష్కరించారు పట్టణంలోని ఏరియా జిఎం కార్యాలయంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా టీం సాంగ్ ను ఆవిష్కరించారు పాఠశాలలో ఏరియా జిఎం జి దేవేందర్ మాట్లాడుతూ, సింగరేణి విద్యా సంస్థలను ప్రతిబింబించే విధంగా, విద్యార్థుల ఉత్సాహాన్ని రెట్టింపు చేసేలా థీమ్ సాంగ్ ఉందని, ఈ థీమ్ సాంగ్ సింగరేణి పాఠశాలల విలువలు, విద్యా విధానం, సేవా గమనాన్ని ప్రతిబింబించే సందేశాన్ని విద్యార్థులకు అందించేవిధంగా రూపొందించబడిందని తెలిపారు. ఈ కార్య క్రమంలో సింగరేణి కాలరీస్ ఎడ్యుకేషనల్ సొసైటీ కార్యదర్శి గుండా శ్రీనివాస్, జాయింట్ కార్యదర్శి కే సునీల్ కుమార్, పాఠశాల కరస్పాండెంట్ ఎస్ శ్యాంసుందర్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జె పురుషోత్తం, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల అందజేత



టైమ్స్ ఆఫ్ వార్త -గాంధారి

గాంధారి మండలంలోని గుర్జల్ తాండ లో మంగళవారం రోజు స్థానిక ఎమ్మెల్యే మదన్మోహన్ గారి ఆదేశాల మేరకు భామన్ బంతిలాల్ లబ్ధిదారునికి సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేయడం జరిగిందని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో లాభానా సమాజ్ ప్రెసిడెంట్ బస్సి తాన్ సింగ్ నాయక్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జగదీష్, గజరాజ్,గంగాధర్, రామ, దేవ, హరిలాల్,తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ పాఠశాలకు 43 కుర్చీలు, రెండు స్మార్ట్ టీవీలను బహుకరించిన హెచ్ఎం ఏ. రాజశేఖర్ చౌదరి



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

ఎంపీపీ ఎస్ కోన బాన్సువాడ ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఏ. రాజశేఖర్ చౌదరి వారి తల్లిదండ్రులైన నాగేశ్వరరావు కృష్ణవేణి జ్ఞాపకార్థం పాఠశాలకు 43 కుర్చీలు,( 2) రెండుస్మార్ట్ టీవీలను డొనేట్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు,శుభాకాంక్షలు,తెలియజేశారు.వారు నిరంతరం ఇలాగే సమాజ సేవలో ముందు ఒండాలని ఆకాంక్షించారు.వారి తల్లిదండ్రుల ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్ధించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థి,విద్యార్థులు,తదితరులు, పాల్గొన్నారు.

## నకిలీ పత్తి విత్తనాలు పట్టివేత



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

జిల్లాలోని బెల్లంపల్లి మండలం బుచ్చయ్య పల్లి గ్రామంలో నకిలీ పత్తి విత్తనాలను పట్టుకోవడం జరిగిందని బెల్లంపల్లి రూరల్ సీఐ సయ్యద్ అఫ్జలూద్దీన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నమ్మదగిన సమాచారం మేరకు బుచ్చయ్య పల్లి గ్రామ శివారులో ఒక వ్యక్తి నకిలీ పత్తి విత్తనాలు అమ్ముతున్నాడనే సమాచారం మేరకు బెల్లంపల్లి వ్యవసాయ అధికారి సుద్దాల ప్రేమ్ కుమార్, పోలీస్ సిబ్బందితో కలిసి బుచ్చయ్య పల్లి గ్రామ పెద్దదుబ్బ శివారులో నకిలీ పత్తి విత్తనాలు అమ్ముతున్న మకినేని వెంకటనారాయణ(66) అదుపులోకి తీసుకోవడంతో పాటు 25 కిలోల నకిలీ పత్తి విత్తనాలు స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పల్నాడు జిల్లాకు చెందిన వెంకటనారాయణ బుచ్చయ్యపల్లి గ్రామంలో ఉంటూ, భూమిని కౌలుకు తీసుకొని, వ్యవసాయం చేస్తూ జీవిస్తున్నాడని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం చిలకలూరిపేటకు చెందిన జగన్ వద్ద నుండి నకిలీ పత్తి విత్తనాలు తెచ్చి, బుచ్చయ్య పల్లె లో సాగు చేయడంతో పాటు మరికొన్ని విత్తనాలు లాభాల కోసం అమ్మడానికి ప్రయత్నిస్తున్నాడన్నారు. ఈ మేరకు వెంకటనారాయణ అదుపులోకి తీసుకుని, అతని దగ్గరుండి 25 కిలోల నకిలీ పత్తి విత్తనాలను స్వాధీనం చేసుకోని, కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. నకిలీ పత్తి విత్తనాలు ఎవరైనా అమ్మిన, రవాణా చేసిన పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. నకిలీ పత్తి విత్తనాలు వినియోగించి, రైతులు నష్టాలు కావద్దన్నారు. ఈ కార్యక్రమంలో తాళ్లగురిజాల ఎస్ఐ రమేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇండ్లు..

### ఎమ్మెల్యే ప్రత్యేక చొరవతో మంజూరు అయినా ఇండ్లు.

### లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేస్తున్న రావుల రాంరెడ్డి

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి టైమ్స్ ఆఫ్ వార్త





కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి పేదవారికి ఇందిర ఇండ్లు వస్తుందని రావుల రాంరెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక మండల కేంద్రంలో అసెంబ్లీ ఉపసభాపతి, నియోజకవర్గ ఎమ్మెల్యే డా, రామచందర్ నాయక్ ఆదేశాల మేరకు గ్రామపంచాయతీ ఆవరణంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రావుల రాంరెడ్డి అర్హులైన లబ్ధిదారులకు ఇండ్ల పట్టాల పంపిణీ చేశారు. అనంతరం లబ్ధిదారుల ఇళ్లకు ముగ్గులు పోశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం లో ప్రతి పేదవాడికి న్యాయం జరుగుతుందని అన్నారు. అంతేకాకుండా ఎమ్మెల్యే రామచంద్రనాయక్ చొరవతో రెండో విడత కూడా అది త్వరలోనే వస్తాయని చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ భీమ్లా నాయక్, ఎంపీడీవో రామారావు, గ్రామ స్పెషల్ ఆఫీసర్ ఎంపిఓ రజిని, గ్రామ కార్యదర్శి సోమన్న, ఇందిరమ్మ కమిటీ సభ్యులు కాంచనపల్లి ఎల్లమ్మఉప్పలయ్య, చాట్ల రామచంద్రు, జంపాల శ్రీను, మద్దెల రమేష్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు బత్తెం రమేష్, సభ్యులు జినుక శేఖర్, మాజీ సర్పంచ్ కంచనపల్లి వెంకన్న, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు జహంగీర్, గంగరబోయిన వెంకన్న, శ్రీను, పి జె ఎస్ మండల అధ్యక్షులు అనిల్, వివిధ గ్రామాల కార్యదర్శి, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదానం

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

జిల్లాలోని బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో మంగళవారం సనాతన ధర్మ బాయిజమ్మ సాయి భక్తి ప్రచార ధార్మిక సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ సహకారంతో గర్భిణులకు బాలింతలకు, డయాలసిస్ రోగులకు, అన్నార్తులకు సాయి భోజన్ అన్నదానం చేసినట్లు ట్రస్ట్ వ్యవస్థాపకులు, ప్రముఖ విద్యావేత్తలు డాక్టర్ కాంపల్లి శంకర్ , రాజేశ్వరి లు తెలిపారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని, గర్భిణీలు, బాలింతలు, రోగులు, అన్నార్తులు, ఆసుపత్రి సిబ్బంది, సాయి భోజన్ అందజేశారు. ఈసందర్భంగా ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ కాంపల్లి శంకర్, రాజేశ్వరి లు మాట్లాడుతూ, ట్రస్ట్ ద్వారా ఆకలితో ఉన్నవారిని అతిథి సత్కారంతో ఆదరించి, అన్నదానంతో తృప్తి పరుచుద్దామని పిలుపునిచ్చారు. సేవే లక్ష్యం, సేవే మార్గంతో ట్రస్ట్ కొనసాగుతుందని,మానవ సేవే మాధవ సేవ అని త్రవిద్య, శ్రవిద్య, త్రయాక్షర్ అని తెలిపారు. బాయిజమ్మసాయి సేవా ట్రస్ట్ ద్వారా అన్నదానం, సాయం అందించాలని అనుకునేవారు ట్రస్ట్ మేనేజర్ 8106550532, ఫౌండర్స్ 9959269975, 9949041595 సెల్ నెంబర్లను సంప్రదించాలని సూచించారు.ఈ కార్యక్రమములో ట్రస్ట్ మేనేజర్ బొద్దున సతీష్, సభ్యులు కాంపల్లి రాజేశ్వరి, జేరిపోతుల చంద్రకళ, సేవకులు పోతురాజుల తిరుపతి, కోదాడ మల్లేష్, కాడపాక మహేందర్ లు పాల్గొన్నారు.



## సివిల్ సర్వీసెస్ పరీక్షల అభ్యర్థులకు ఇంటిగ్రేటెడ్ గైడెన్స్ శిక్షణ

### జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి జనార్ధన్

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించే సివిల్ సర్వీసెస్ పరీక్షలు (ప్రిలిమ్స్, మెయిన్స్, ఇంటర్వ్యూ) 2025 కొరకు షెడ్యూల్ తెగలు, షెడ్యూల్డ్ కులములు, వెనుకబడిన తరగతుల అభ్యర్థులకు హైదరాబాద్ లోని రాజేంద్రనగర్ లో గల గిరిజన ఐఏఎస్ స్టడీ సర్కిల్ లో రెసిడెన్షియల్ పద్ధతిన ఇంటిగ్రేటెడ్ గైడెన్స్ శిక్షణ అందించడం జరుగుతుందని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి జనార్ధన్ మంగళవారం ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులను ఆబ్జెక్టివ్ టైపు, ఆప్టిట్యూడ్ పరీక్ష ద్వారా ఎంపిక చేయడం జరుగుతుందని, దరఖాస్తు చేసుకునే అభ్యర్థుల కుటుంబ వార్షిక ఆదాయం 3 లక్షల రూపాయలకు మించి ఉండరాదన్నారు. అభ్యర్థులు జూలై 4 లోగా ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఆన్ లైన్ దరఖాస్తు, సూచనల కొరకు వెబ్ సైట్ లలో సంప్రదించవచ్చునని తెలిపారు. మరిన్ని వివరాలకు పని దినములలో ఉదయం 10:30 గంటల నుండి సాయంత్రం 5 గంటల లోపు 6281766534 నంబర్ లు సంప్రదించవచ్చునన్నారు. ఆసక్తి, అర్హత గల నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## ప్రభుత్వ అంధుల పాఠశాలలో అడ్మిషన్ కొరకు దరఖాస్తుల స్వీకరణ

### కరీంనగర్ ప్రభుత్వ అంధుల రెసిడెన్షియల్ పాఠశాల ప్రిన్సిపల్ భాస్కర్

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

ప్రభుత్వం ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న ప్రభుత్వ అంధుల ఆశ్రమ పాఠశాలలో అడ్మిషన్ల కొరకు దరఖాస్తుల స్వీకరించడం జరుగుతుందని కరీంనగర్ ప్రభుత్వ అంధుల రెసిడెన్షియల్ పాఠశాల ప్రిన్సిపల్ భాస్కర్ మంగళవారం ప్రకటనలో తెలిపారు. 1వ తరగతి నుండి 5వ తరగతి వరకు ఆంగ్ల మాధ్యమం,1వ తరగతి నుండి 10 వ తరగతి వరకు తెలుగు మాధ్యమాలలో విద్యాబోధన జరుగుతుందన్నారు. ఈ పాఠశాలలో విద్య, భోజన, వసతి ఉచితంగా అందించ బడుతుందని, విద్యతో పాటు ప్రత్యేక సాఫ్ట్ వేర్ తో రూపొందించిన కంప్యూటర్ శిక్షణలో, వివిధ కళల్లో శిక్షణ అందించబడుతుందని తెలిపారు. అభ్యర్థులు 6 నుండి 14 సంవత్సరాల మధ్య వయస్సు కలిగి ఉండి, జిల్లా మెడికల్ బోర్డుచే జారీ చేయబడిన సదరం సర్టిఫికెట్ 40శాతం నుండి 100 శాతం అంధత్వం కలిగిన బాలబాలికలు అర్హులని తెలిపారు. కరీంనగర్ జిల్లా, ఇతర జిల్లాలకు చెందిన అంధ బాలబాలికలను వారి తల్లిదండ్రులు, ఆ గ్రామాల్లోని ఉపాధ్యాయులు, సర్పంచులు, గ్రామ కార్యదర్సులు, అంగన్వాడీ టీచర్లు, స్వచ్ఛంధ సంస్థలు కరీంనగర్ లోని ప్రభుత్వ అంధుల ఆశ్రమ పాఠశాలలో చేర్పించాలని సూచించారు.ఇతర వివరాలకు కరీంనగర్ జిల్లా కేంద్రంలోని శాత వాహన యూనివర్సిటీ ఎదురుగా, మల్కాపూర్ రోడ్ లో ఉన్న ప్రభుత్వ అంధుల ఆశ్రమ పాఠశాలలో సంప్రదించవచ్చునని,9440550345,9701190124,9700457939, 9440 338424 నెంబర్ లకు సదరం,ఆధార్ కార్డు,యుడిఐడి కార్డులు,వివరాలు పంపించాలని తెలిపారు.

## మాజీ ఎమ్మెల్యే షకీల్ వివాహ శుభకార్యంలో పాల్గొన్న బీఆర్ఎస్ నేతలు



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్ కూతురు వివాహానికి నిజామాబాద్ జిల్లాకు చెందిన భారత రాష్ట్ర సమితి పార్టీ నేతలు పాల్గొన్నారు. దుబాయ్ లో జరిగిన ఈ వివాహ వేడుకలలో నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే గణేష్ బిగాల, రాజ్యసభ సభ్యుడు సురేష్ రెడ్డి, బాల్కొండ నియోజకవర్గ శాసనసభ్యుడు వేముల ప్రశాంత్ రెడ్డి, నిజామాబాద్ రూరల్ మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్, ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే, జిల్లా పార్టీ అధ్యక్షుడు జీవన్ రెడ్డి, ఏనుగు రవీందర్ రెడ్డి తదితరులు ఈ వివాహ వేడుకల్లో హాజరై వధూవరులను ఆశీర్వదించారు.

## రేపు ఒలంపిక్ డే రన్ - 2025

### ఒలింపిక్ రన్ కన్వీనర్ నల్లవెల్లి కరుణాకర్ రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

ఒలంపిక్ డే రన్ – 2025 కమిటీ ఆధ్వర్యంలో ఒలంపిక్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు ఈనెల 19న 39వ ఒలంపిక్ డే సందర్భంగా ఒలంపిక్ రన్ నిర్వహించనున్నట్లు కామారెడ్డి జిల్లా కన్వీనర్ నల్లవెల్లి కరుణాకర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమం ఉదయం 8.30 గంటలకు జడ్.పి.హెచ్.ఎస్ బాయ్స్ కామారెడ్డి స్కూల్ నుంచి ప్రారంభమై ఇందిరాగాంధీ స్టేడియం వద్ద ముగు స్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ క్రీడా సంఘాల కమిటీ సభ్యులు, వ్యాయామ సంఘాల ప్రతినిధులు, విద్యార్థులు, విద్యార్థినిలు,క్రీడాకారులు, క్రీడా భి మానులు, క్రీడా పోషకులు, వాకర్స్ అసోసియేషన్ తదితర సంఘాలు అందరూ పాల్గొని ఈ ఒలింపిక్ డే రన్ విజయవంతం చేయాలని ఒలంపిక్ రన్ కన్వీనర్ నల్లవెల్లి కరుణాకర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.



since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
బుధవారం,
18-06-2025


# ఇందిరమ్మ రాజ్యంలో నెరవేరిన పేదల సొంతింటి కల

**పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక**

**నియోజకవర్గ అభివృద్ధికి నిరంతర కృషి**

**బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ ఇందిరమ్మ రాజ్యంలో పేదల సొంతింటి కల నెరవేరుతుందని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకట్ స్వామి తెలిపారు. జిల్లాలోని బెల్లంపల్లి పట్టణం 13వ వార్డులో నిర్వహించిన కార్యక్రమంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలు పంపిణీ చేశారు. అనంతరం ఇండ్లకు ముగ్గు వేసి, ఇంటి నిర్మాణ పనులను ప్రారంభించారు. ముందుగా బెల్లంపల్లి పట్టణంలోని పాలిటెక్నిక్ కళాశాలలో టిజి ఈసెట్ కౌన్సిలింగ్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై, కౌన్సిలింగ్ ప్రక్రియను ప్రారంభించారు. అదేవిధంగా బెల్లంపల్లి పట్టణంలో పలు అభివృద్ధి పనులు ప్రారంభించారు. బెల్లంపల్లి పట్టణంలో గాంధీ విగ్రహం నుండి పోచమ్మ గుడి వరకు రెండు కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించే రెండు వరుసల బీటీ పోర్ట్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం కన్నాల బస్తీలో కోటి రూపాయల వ్యయంతో సిమెంట్ రోడ్లకు భూమి పూజ



నిర్వహించారు. అదేవిధంగా మున్సిపల్ కార్యాలయం నుండి ఏఎంసీ చౌరస్తా వరకు రెండు కోట్ల రూపాయలతో రోడ్డు వెడల్పు, సెంట్రల్ లైటింగ్ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి మాట్లాడుతూ, బెల్లంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి నిరంతర కృషి చేస్తానని తెలిపారు. అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు అంద జేయడం జరుగుతుందని,నియోజకవర్గంలో 3500 మంజూరు చేయడం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి పేదవాడికి న్యాయం జరుగుతుందని, ఇదే నిజమైన ఇందిరమ్మ రాజ్యమని తెలిపారు. ఇంటి కోసం ఎదురుచూస్తున్న పేదలకు పట్టాలు వారి కలలు సహకారం చేస్తున్నాయన్నారు. రాష్ట్ర



ప్రభుత్వం పేదలకు ఆశ్రయమైన ఇంటిని కల్పించడంలో ఎంతో కృషి చేస్తుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో ఒక్కో ఇంటికి 5 లక్షలు చొప్పున నాలుగు విడతల్లో నేరుగా లబ్ధి ఖాతాలో నగుదు జమ చేయడం జరుగుతుందన్నారు. అదే విధంగా ఉచితంగా ఇసుక ను సైతం పంపిణీ చేయడం జరుగు తుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక రాజ కీయాలకు అతీతంగా అత్యంత పారదర్శకంగా జరిగిందని స్పష్టం చేశారు. అధికారులు గ్రామాల్లో లబ్ధిదారులను గ్రామ స్తులు వెంటబెట్టుకొని ఒకటికి రెండుసార్లు సర్వే చేసి, ఎంపిక చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి ఆర్డీవో హరి కృష్ణ, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు, సిబ్బంది, రెవెన్యూ, మున్సిపల్ అధికారులు, తాజా మాజీ ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## పారిశుధ్య ప్రాముఖ్యతపై ఎంఈఓ గాలప్ప అవగాహన



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

పారిశుధ్యం పట్ల అవగాహన కల్పించే లక్ష్యంతో ఎడపల్లి మండల విద్యాధికారి గాలప్ప మంగళవారం జాన్కంపేట్ జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఒక ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు.ఇందులో మండలంలోని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, స్కావెంజర్లు,క్లస్టర్ హెడ్మాస్టర్ జోన్స్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎంఈఓ గాలప్ప మాట్లాడుతూ... పాఠశాలల్లో పరిశుభ్రమైన వాతావరణం విద్యార్థుల ఆరోగ్యానికి అత్యవసరమని చెప్పారు.తరగతి గదులు,మరుగుదొడ్లు,తాగునీటి సౌకర్యాలు ఎల్లప్పుడూ శుభ్రంగా ఉండేలా ప్రధానోపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. చెత్తను సరైన పద్ధతిలో తొలగించడం, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడం,వ్యక్తిగత పరిశుభ్రత ప్రాముఖ్యతను విద్యార్థులకు బోధించడం వంటి అంశాలపై ఆయన వారికి దిశానిర్దేశం చేశారు. పారిశుధ్య కార్మికులకు వారి పనిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, శుభ్రతకు ఉపయోగించాల్సిన లిక్విడ్‌లు, వ్యక్తిగత రక్షణ పరికరాల వినియోగం, సురక్షితమైన వ్యర్థాల నిర్వహణ పద్ధతులపై ఎంఈఓ గాలప్ప వివరణాత్మకంగా తెలియజేశారు.సమాజ ఆరోగ్యానికి పారిశుధ్య నిర్వహణ ఎంత కీలకమో ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు.ఈ కార్యక్రమం ద్వారా పాఠశాలల్లో వాటి పరిసరాల్లో మెరుగైన పారిశుధ్య వాతావరణాన్ని పెంపొందించడమే తమ లక్ష్యమని ఎంఈఓ గాలప్ప తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, స్కావేంజర్లు, క్లస్టర్ ప్రధానోపాధ్యాయులు జోన్స్ తదితరులు ఉన్నార్లు.

## ఆపరేషన్ కగారును ఉపసంహరించుకొని ప్రజా సమస్యలను పరిష్కరించాలి

**సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ సభ్యురాలు టి. జ్యోతి**




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

సిపిఎం పార్టీ జిల్లా కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి పార్టీ కేంద్ర కమిటీ సభ్యురాలు టి. జ్యోతి, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు భాస్కర్, రాష్ట్ర కమిటీ సభ్యులు బుర్రి ప్రసాద్, ఎస్. రమ హాజరయ్యారు. ఈ సందర్భంగా కేంద్ర కమిటీ సభ్యులు పి. జ్యోతి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రజా సమస్యలను దృష్టిలో పెట్టుకొని మావోయిస్టుల పెరుగుదలకు కారణమైన సమస్యలను పరిష్కరించి మావోయిస్టులు పెరగకుండా చూడాలని అంతేకానీ ఆపరేషన్ కగారు పేరుతో అమాయకులైన గిరిజనులను మావోయిస్టు అగ్ర నాయకులను చంపటం వలన ప్రజా సమస్యల పైన ప్రజలు చేయకుండా ఆపలేరని, ఇది గ్రహించాలని ఆమె డిమాండ్ చేశారు. అదేవిధంగా కాశ్మీర్లో దాడిలో ఉగ్రవాదులను అరికట్టడంలో ప్రభుత్వం కాశ్మీర్ సమస్యలను పరిష్కారం పైన దృష్టి పెట్టి అమాయక ప్రజలను ప్రాణాలను తీసిన ఉగ్రవాదులను పట్టుకోవాలని, ఈ సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలమైందని, అమెరికా అధ్యక్షుడు ట్రంప్ భారత ప్రభుత్వాన్ని తమ గుప్పిట్లో తీసుకున్నట్టుగా మాట్లాడటం ప్రధానమంత్రి దానిపైన నోరు మెదపకపోవడం సరైనది కాదని ఆమె అన్నారు. రాబోయే కాలంలో పార్టీ నిర్మాణాన్ని పటిష్టం చేసుకోవడంతో పాటు ప్రజా సమస్యలపై దృష్టి పెట్టాలని, ఇటీవల జరిగిన 24వ అఖిలభారత మహాసభలో నిర్ణయించటం జరిగిందన్నారు. అందుకోసం పార్టీ కసరత్తు చేస్తుందని ఆమె తెలిపారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి ఏ. రమేష్ బాబు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పెద్ది వెంకట్ రాములు, నూర్జహాన్, వెంకటేష్, శంకర్ గౌడ్, నాగన్న, జిల్లా కమిటీ సభ్యులు వై. గంగాధర్, నన్నేసాబ్, కొండ గంగాధర్, సుజాత, జంగం గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

## అల్లాపూర్ డివిజన్ అభివృధి కార్యక్రమాలను పరిశీలించిన ఎమ్మెల్యే కృష్ణారావు..

**కాంగ్రెస్ పాలనలో అన్ని రంగాలలో అభివృద్ధి గాడి తప్పింది.. కృష్ణా రావు**



టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అల్లాపూర్ డివిజన్లోని పలు అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించి వార్డు ఆఫీస్ నందు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. యూసఫ్ నగర్ స్మశాన వాటిక పరిశీలించి మౌలిక సదుపాయాలకి ఇబ్బంది లేకుండా చూడాలని అధికారులకు సూచనలు చేశారు. అనంతరం రాజీవ్ గాంధీ నగర్ ప్రాంతాన్ని పరిశీలించి జరుగుతున్న పైప్ లైన్ పనులు పూర్తి చేసి దానిపై మట్టి వేసి ఎక్కడి కక్కడ చెట్లు వేసి సుందరీకరణ చేసే విధంగా మొక్కలు నాటాలని సూచన చేశారు. వార్డ్ ఆఫీసు నందు జరిగిన అధికారులతో సమీక్ష సమావేశంలో అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారి కాలనీలో నెలకొన్న సమస్యలను ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు దృష్టికి తీసుకురాగా సంబంధిత అధికారులకు ఈ సమస్యలను వెంటనే పరిష్కరించాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అల్లాపూర్ డివిజన్ ఒకప్పుడు ట్రాఫిక్ సమస్య, వర్షం వస్తే బురదతో అస్తవ్యస్తంగా ఉండేదని కానీ నేడు ఎక్కడికక్కడ సిసి రోడ్లు నిర్మించుకుని నీటి పైప్లైన్లు, డ్రైనేజీ వ్యవస్థను అభివృద్ధి చేసుకున్నాం అని అన్నారు. ఇంకా కొన్ని కొన్ని చోట్ల ఉన్న పెండింగ్ పనులు కూడా త్వరగా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. మైసమ్మ చెరువును అత్యంత సుందరీకరణగా తీర్చిదిద్దేందుకు 66 కోట్ల రూపాయలతో పనులు కూడా చేపట్టామని డ్రైనేజ్ వాటర్ ఎట్టి పరిస్థితుల్లో ప్రణాళికలు చేపట్టామని తెలిపారు.. సఫ్దర్ నగర్, రాజీవ్ గాంధీ నగర్ ప్రాంతాల్లో కట్ట నిర్మించడం వల్ల అక్కడ నీరు నిలవకుండా ఉంటుందని వర్షాలు వచ్చినా కూడా ఎటువంటి ఇబ్బంది లేకుండా ఉంటుందని తెలిపారు .బిఆర్ఎస్ ప్రభుత్వ పది ఏళ్ల పాలన సమయంలో ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్, మున్సిపల్ మంత్రి కేటీఆర్ సహకారంతో అల్లాపూర్ లో ముస్లిం, హిందూ స్మశాన వాటికలు.. ఎక్కడికక్కడ కమ్యూనిటీ హాల్స్, పార్కులు, ఇండోర్ స్టేడియంలు, సిసి రోడ్లు, నీటి పైప్లైన్లు డ్రైనేజ్ వ్యవస్థను దాదాపు 80% పూర్తి చేసుకోగలిగామని ..ఆనాడు అంత వేగంగా చేసుకోబట్టే, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఉందని గుర్తు చేశారు. ఇంకా పెండింగ్ పనులు త్వరలోనే పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సబియా గౌసుద్దీన్, మేడ్చల్ జిల్లా మైనార్టీ అధ్యక్షులు మహమ్మద్ గౌసుద్దీన్ ,అన్ని విభాగాల అధికారులు.. బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు...

## బీఆర్ఎస్ ది అవినీతి కుటుంబం, కాంగ్రెస్ ది కమీషన్ల అబద్ధాల పాలన

**నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్త**



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

బీఆర్ఎస్ ది అవినీతి కుటుంబ, కాంగ్రెస్ ది కమీషన్ల అబద్దాల పాలన అని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్త ఆరోపించారు. ప్రజాసమస్యల పరిష్కారానికి బిజెపి భరోసా కార్యక్రమంలో భాగంగా నేడు బిజెపి రాష్ట్ర కార్యాలయంలో నిజామాబాద్ అర్బన్ శాసనసభ్యులు ధన్పాల్ సూర్యనారాయణ అందుబాటులో ఉండి ప్రజా సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతు కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారెంటీలు, 5 డిక్లరేషన్లు, అబద్ధపు హామీలతో గద్దెనెక్కిందన్నారు. అధికారంలోకి రావడం కోసం అన్నదాతలకు అనేక హామీలు ఇచ్చిందని, 2 లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పి కేవలం 45 శాతం మంది రైతులకే రుణమాఫీ చేసిందన్నారు. జాబ్ క్యాలెండర్ పేరుతో నిరుద్యోగులకు అనేక రకాల హామీలు ఇచ్చి మోసం చేసిందన్నారు మహిళల సంక్షేమం కోసం ఎన్నెన్నో చేస్తామని చెప్పి ఫ్రీ బస్సు తప్పా ఏ ఒక్కటీ అమలు చేయలేదన్నారు. బీఆర్ఎస్ పదేళ్ళ డబుల్ రూమ్ ఇండ్ల పేరుతో మోసం చేస్తే కాంగ్రెస్ ఇందిరమ్మ ఇండ్ల పేరుతో మోసం చేస్తుందన్నారు. జర్నలిస్ట్ సోదరులకు ఇండ్లస్థలాల కేటాయింపు, వారి సంక్షేమానికి 100 కోట్ల నిధులు, మరణించిన జర్నలిస్ట్ కుటుంబాలకు 5 లక్షలు భరోసా ఎక్కడ అని ప్రశ్నించారు. ఫీ రియంబర్స్మెంట్ బీఆర్ఎస్ హయాంలో 4 వేల కోట్ల బకాయి ఉంటే కాంగ్రెస్ ప్రభుత్వంలో 9 వేల కోట్ల బకాయికి చేరిందన్నారు. ప్రభుత్వం వైఖరి కారణంగా కళాశాల యాజమాన్యాలు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి ఉందని, విద్యార్థులు విద్యకు దూరం అయ్యే పరిస్థితి ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వనికి బీసీల పైన చిత్తశుద్ధి ఉంటే స్థానిక ఎన్నికల నోటిఫికేషన్ ముందు 42% రిజర్వేషన్ కి చట్టభద్దత కల్పించాలని డిమాండ్ చేసారు. కాళేశ్వరం, ఫోన్ టాపింగ్ వ్యవహారలలో సిబిఐ విచారణకు ప్రభుత్వం ఎందుకు ఆదేశించడం లేదని ప్రశ్నించారు.

## రెవెన్యూ సదస్సులను పరిశీలించిన అదనపు కలెక్టర్



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ పట్టణంలోని చావిడి వద్ద నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను మంగళవారం జిల్లా అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ పరిశీలించారు. రైతులు అందజేస్తున్న దరఖాస్తులను పరిశీలించారు..రైతులు భూ భారతి పోర్టల్ ద్వారా తమ సమస్యలను సదస్సులో పరిష్కరించుకోవాలని కోరారు.తహసీల్దార్ విట్టల్ మాట్లాడుతూ..గురువారం వరకు గ్రామ చావిడిలో రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.రైతుల వద్ద నుండి 15 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు.రైతులు ఈ సదస్సును వినియోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ గంగాధర్,నాయకులు శరత్ రెడ్డి,పిట్లసత్యం,రాములు యాదవ్,గుండెడి రాములు,ఇమ్రాన్,హన్మంతరావు,చిత్రాల ప్రమోద్ కుమార్ చిన్న,గమరపేట శ్రీను,తదితరులు ఉన్నారు.

## రైతు సేవలో పాతికేళ్ళు పూర్తి చేసుకున్న కిసాన్ ఆగ్రో ట్రేడర్స్..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి






ఎడపల్లి మండల కేంద్రంలోని కిసాన్ ఆగ్రో ట్రేడర్స్ మందుల దుకాణం తమ 25సంవత్సరాల విజయవంతమైన ప్రస్థానాన్ని పూర్తి చేసుకుని, మంగళవారం సిల్వర్ జూబ్లీ వేడుకలను ఘనంగా నిర్వహించుకుంది.ఈ సందర్భంగా సొసైటీ చైర్మన్ పోల మల్కారెడ్డి, వ్యవసాయాధికారి సిద్దిరామేశ్వర్ లు కిసాన్ ఆగ్రో ట్రేడర్స్యజమాని హైమద్ నిరంతర రైతు సేవలను అభి నందించారు. ఎడపల్లి మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్లో జరిగిన ఈ వేడుకల్లో, పావు శతాబ్ద కాలంగా రైతులకు సేవలందిస్తూ,వారికి అవసరమైన మందులు, వ్యవసాయ పరికరాలను అందిస్తున్న కిసాన్ ఆగ్రో ట్రేడర్స్ నిర్వాహకులు తమ వినియోగదారులకు బహుమతులు అందజేశారు.25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ఈశుభ తరుణంలో తమ వినియోగదారులకు 25 బహు మతులు అందజేయడం నిజంగా అభినందనీయం అని సొసైటీ చైర్మన్ పోలమల్కారెడ్డి పేర్కొన్నారు. ఏవో సిద్దిరామేశ్వర్ మాట్లాడుతూ...కిసాన్ ఆగ్రో ట్రేడర్స్ రైతుల అవసరాలను అర్థం చేసుకుని, వారికి నాణ్యమైన ఉత్పత్తులు, సేవలను అందిస్తూ వచ్చిందని ప్రశంసించారు. కిసాన్ ఆగ్రో ట్రేడర్స్ భవిష్యత్తులోనూ రైతులకు మరింత మెరుగైన సేవలను అందించాలని ఆకాంక్షి ంచారు.ఈ కార్యక్రమం కిసాన్ ఆగ్రో ట్రేడర్స్ యజమాని హైమద్ రైతులతో తమకున్న బలమైన బంధాన్ని,వారి శ్రేయస్సు పట్ల తమ నిబద్ధతను మరోసారి స్పష్టం చేసిందని వారు పేర్కొన్నారు. ఈ వేడుకలకు రైతులు,స్థానిక నాయకులు, వ్యాపారవేత్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## ఎడపల్లి సొసైటీలో యూరియా అమ్మకాలపై సొసైటీ చైర్మన్ స్పష్టత...

**బీజేపీ నాయకులపై విమర్శలు...**

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండల కేంద్రంలోని సొసైటీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎడపల్లి సొసైటీ చైర్మన్ పోలమల్కారెడ్డి కీలక అంశాలపై స్పష్టత ఇచ్చారు.రైతులు గుళికల మందు కొంటేనే యూరియా ఇస్తున్నారనే ఆరోపణలను ఖండించారు.ఈపరిస్థితికి కారణం కేంద్ర ప్రభుత్వం నుంచి తగినంత యూరియా సరఫరా లేకపోవడ మేనని,ప్రైవేటు డీలర్ల వద్ద కొనుగోలు చేయాల్సి వస్తోందని ఆయన వెల్లడించారు.సొసైటీ చైర్మన్ పోల మల్కారెడ్డి మాట్లాడుతూ...తాము స్వచ్ఛందంగా గుళికల మందును యూరియాతో కలిపి విక్రయించడం లేదని స్పష్టం చేశారు.ప్రైవేటు డీలర్ల వద్ద యూరియా కొనుగోలు చేసినప్పుడు, వారే గుళికల మందును కూడా కలిపి ఇస్తున్నారని,అందుకే తాము రైతులకు వాటిని కలిపి అందిస్తున్నామని వివరించారు. రైతులు యూరియా కొరతతో ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతోనే ప్రైవేటు డీలర్ల వద్ద కొనుగోలు చేయాల్సి వస్తోందని పేర్కొన్నారు. బోధన్ ఎమ్మెల్యే కూడా రైతులకు యూరియా కొరత లేకుండా చూడాలని సూచించారని, కేంద్రం నుంచి సరఫరా లేకపోవడం వల్లే ప్రైవేటు డీలర్లు షరతులతో కూడిన యూరియా అమ్మకాలను కొనసాగిస్తున్నారని తెలిపారు.రైతులకు ఇబ్బందులు కలిగించాలనే ఉద్దేశం తమకు లేదని చెప్పారు. ప్రభుత్వ మార్క్‌ఫెడ్ నుంచి ఇండెంట్ ప్రకారం సరఫరా అయిన యూరియాను కూడా రైతులకు విక్రయిస్తున్నామని చెప్పారు.ఈ పరిస్థితిని అడ్డం పెట్టుకుని బీజేపీ నాయకులు సొసైటీలను, రైతులను వాడుకుని రాజకీయం చేస్తున్నారని సొసైటీ




ప్రతినిధి ఆరోపించారు.సొసైటీల్లో తాము ఏమైనా అక్రమాలకు పాల్పడినా, రైతులను ఇబ్బంది పెట్టినా బీజేపీ నాయకులు ప్రశ్నించవచ్చని సవాల్ విసిరారు. అయితే, రైతులకు సేవ చేసే సొసైటీలపై అనవసర ఆరోపణలు చేసి ప్రజలను, రైతులను తప్పుదోవ పట్టించడం సరైన పద్ధతి కాదని హెచ్చరించారు.ఈ సమావేశంలో సొసైటీ సెక్రటరీ రాజారాం,ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

TIMES OF VARTHA (18-06-2025)M_nelgiri main pages (13-02).qxd 6/18/2025 6:30 AM Page 6



# 'ఆయిల్ పామ్' సాగుకు అన్ని విధాలుగా ప్రోత్సాహం

**కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి**

**ఆయిల్ పామ్ నర్సరీని సందర్శించిన అధికారులు**



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

గణనీయమైన దిగుబడితో అధిక లాభాలను అందించే ఆయిల్ పామ్ పంట సాగు కోసం ఆదర్శ రైతులు ముందుకు రావాలని కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. కలెక్టర్ ఆదేశాల మేరకు ఆర్మూర్ ఆర్డీఓ రాజాగౌడ్ నేతృత్వంలో ఉద్యానవన శాఖ అధికారులు మంగళవారం ఆర్మూర్ మండలం చేపూర్ లోని ఆయిల్ పామ్ నర్సరీని సందర్శించారు. పంపిణీకి సిద్ధంగా ఉన్న లక్షన్నర ఆయిల్ పామ్ మొక్కలను పరిశీలించి, క్షేత్రస్థాయి పరిస్థితిని కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లా రైతులకు ఆయిల్ పామ్ పంట సాగు చేపట్టాల్సిన ఆవశ్యకత గురించి నొక్కి చెప్పారు. ఈ పంట సాగు వల్ల కలిగే లాభాల గురించి ప్రతి రైతు తెలుసుకోవాలని సూచించారు. వంట నూనె తయారీతో పాటు ఇతర అనేక ఉత్పత్తుల్లో వినియోగించే ఆయిల్ పామ్ పంటకు మార్కెట్లో మంచి డిమాండ్ ఉందన్నారు. దేశ వ్యాప్తంగా స్థానిక ప్రజల అవసరాలకు అనుగుణంగా 75 లక్షల ఎకరాల విస్తీర్ణంలో ఆయిల్ పామ్ సాగు జరగాల్సి ఉండగా, ప్రస్తుతం కేవలం పది శాతం విస్తీర్ణంలోపే ఈ పంట సాగు చేస్తున్నారని అన్నారు. దీనివల్ల ఇతర దేశాల నుంచి వంట నూనె నిల్వలను పెద్ద ఎత్తున దిగుమతి చేసుకోవాల్సిన పరిస్థితి నెలకొని ఉందన్నారు. స్థానికంగానే ఆయిల్ పామ్ పంటను అధిక విస్తీర్ణంలో సాగు చేస్తే, రైతులు అధిక లాభాలు ఆర్జించడంతో పాటు దేశానికి కూడా మేలు చేసిన వారవుతారని అన్నారు. ఆయిల్ పామ్ పంట సాగును ప్రోత్సహించేందుకు ప్రభుత్వం పెద్ద ఎత్తున రాయితీలతో కూడిన ప్రోత్సాహకాలను అందిస్తోందని వివరించారు. ఈ పంట సాగు చేస్తున్న రైతులకు ఇన్ పుట్ సబ్సిడీని రైతు ఖాతాలో జమ చేస్తోందని తెలిపారు. ఆయిల్ పామ్ మొక్కలకు అయ్యే వ్యయంలో కూడా అధిక మొత్తాన్ని ప్రభుత్వమే భరిస్తూ సబ్సిడీ రూపంలో కంపెనీలకు చెల్లిస్తుందని అన్నారు. ఆయిల్ పామ్ బోర్డు ఉన్నందున పంట అమ్మకం, ధర విషయంలో రైతులు ఎలాంటి ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని భరోసా కల్పించారు. మొక్కలు అందించిన కంపెనీలే, బోర్డు ద్వారా ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరకు పంటను కొనుగోలు చేస్తాయని తెలిపారు. ఎకరం విస్తీర్ణంలో సుమారు పది టన్నుల వరకు దిగుబడి వస్తుందని, అంతర పంట వేసుకొని అదనపు లాభాలను సైతం పొందవచ్చని కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి సూచించారు. ప్రస్తుతం మార్కెట్లో ఈ పంటకు ఉన్న డిమాండ్ ను బట్టి చూస్తే ఎకరానికి కనీసం రెండు లక్షల రూపాయలకు పైగా ఆదాయం ఆర్జించే అవకాశాలు ఉన్నాయని అన్నారు. ఆయిల్ పామ్ సాగుకు ముందుకు వచ్చే రైతులకు జిల్లా యంత్రాంగం తరఫున అన్ని విధాలుగా తోడ్పాటును అందిస్తామని అన్నారు. ప్రభుత్వ తోడ్పాటును జిల్లా రైతాంగం అందిపుచ్చుకుని, ఆయిల్ పామ్ సాగు ద్వారా ఇతోధికంగా లాభాలు సాధించాలని కలెక్టర్ హితవు పలికారు.

## రైతుల ఖాతాలలో వానాకాలం పంట పెట్టుబడి నిధులు జమ

**రైతు భరోసాతో అన్నదాతకు ఆదరువు కల్పించిన ప్రభుత్వం**

**జిల్లా కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి**



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

వ్యవసాయాన్ని పండుగలా మారుస్తూ, రైతులకు బాసటగా నిలవాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రైతు భరోసా పథకం వ్యవసాయ ఆధారిత ప్రాంతమైన నిజామాబాద్ జిల్లాలోని చిన్న, సన్నకారు రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరుస్తోందని కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి తెలిపారు. వానాకాలం - 2025 సీజన్ కు సంబంధించి పంట పెట్టుబడి సాయం క్రింద జిల్లాలో 2,98,472 మంది రైతులకు రూ. 326.03 కోట్ల నిధులు నేరుగా వారి బ్యాంకు ఖాతాలలో జమ చేస్తోందని అన్నారు. రైతుల బ్యాంకు ఖాతా వివరాలను వ్యవసాయ విస్తరణ అధికారులు ఇప్పటికే రైతు భరోసా పోర్టల్ లో నమోదు చేశారని అన్నారు. ఈ వివరాలకు అనుగుణంగా మంగళవారం సాయంత్రం వరకు జిల్లాలోని 2,12,172 మంది రైతుల ఖాతాలలో రూ. 160.72 కోట్ల నిధులు ఇప్పటికే జమ అయ్యాయని కలెక్టర్ వివరించారు. పెట్టుబడి సాయం ప్రారంభించిన మొదటి రోజైన ఈ నెల 16వ తేదీన రెండు ఎకరాల లోపు వ్యవసాయ భూమి కలిగిన జిల్లాలోని 1,681,66 మంది రైతుల ఖాతాలలో ఎకరాకు ఆరు వేల రూపాయల చొప్పున రూ. 95.66 కోట్ల పంట పెట్టుబడి సాయం నిధులను ప్రభుత్వం వారి ఖాతాలలో జమ చేసిందని తెలిపారు. తాజాగా మంగళవారం మూడెకరాల వరకు సాగు భూమి ఉన్న 44,006 మంది రైతుల ఖాతాలలో రూ. 65.06 కోట్ల నిధులు జమ చేసిందని కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి వివరించారు. మొదటి రెండు రోజులలోనే మొత్తంగా జిల్లాలో 2,12,172 మంది రైతుల ఖాతాలలో రూ. 160.72 కోట్ల నిధులు జమ అయ్యాయని అన్నారు.మిగతా రైతులకు కూడా ఎన్ని ఎకరాలు ఉంటే అన్ని ఎకరాలకు పంట పెట్టుబడి సాయం కింద ప్రభుత్వం రైతు భరోసా నిధులను వారి వారి ఖాతాలలో జమ చేయనుందని తెలిపారు. పెట్టుబడి భారం తగ్గించి, వ్యవసాయ ఉత్పాదకతను పెంపొందించేందుకు రైతు భరోసా ఉపయుక్తంగా నిలుస్తుందని కలెక్టర్ అన్నారు. కాగా, ఇచ్చిన హామీ మేరకు వానాకాలం సాగు ప్రారంభానికి ముందే ప్రభుత్వం రైతు భరోసా నిధులు అందించడం పట్ల రైతుల్లో హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి.

## 8 లక్షల నష్టపరిహారం ఇప్పించిన..

**-బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి..**

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి



మేడ్చల్ నియోజకవర్గం లోని షామీర్ పేట్ మూడు చింతల పల్లి గ్రామం లో "వెంకట సాయి ప్రవేట్ లిమిటెడ్" కంపెనీలో గత కొన్ని రోజుల నుంచి భవన నిర్మాణ కార్మికుడు శివ పని చేయడం జరుగుతుంది... అక్కడ పనిచేస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు శివ అనే కార్మికుడు మరణించడం జరిగింది... శివ భవన నిర్మాణ కార్మికుడు బాలనగర్ ఇంద్రనగర్ కాలనీలో నివాసం ఉండేవాడు.. కూలి కోసం మూడు చింతలపల్లి కి వెళ్లేవారు.. అక్కడ మరణించిన శివ వాళ్ల కుటుంబ సభ్యులకు, బంధువులకు, ఇంద్రనగర్ కాలనీవాసులకు విషయం తెలిసిన వెంటనే శివ మృతదేహం దగ్గరికి వెళ్లి కుటుంబ సభ్యులు శోక సంద్రంలో మునిగిపోయారు.. అలాగే ఇంద్రనగర్ కాలనీవాసులు చనిపోయిన శివ కుటుంబ సభ్యులు ఏం చేయాలో అర్థం కాక మా కుటుంబానికి ఎవరైతే న్యాయం చేస్తారని ఇంద్రనగర్ కాలనీవాసులను తెలుసుకొని, శివ కుటుంబ సభ్యులు, ఇంద్రనగర్ కాలనీవాసులు, బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి కార్యాలయం దగ్గరికి వెళ్లి ఆ కుటుంబానికి జరిగిన అన్యాయం గురించి తెలిపారు... వెంటనే స్పందించిన రవి హుటాహుటిన వెంకట సాయి ప్రవేట్ లిమిటెడ్ కంపెనీ దగ్గరికి వెళ్లి శివ కుటుంబానికి ఎలాగైనా న్యాయం చేయాలని నష్టపరిహారం 8 లక్షల రూపాయలు చెక్కు రూపంలో శివ కుటుంబ సభ్యులకు ఇప్పించడం జరిగింది... శివ కుటుంబ సభ్యులు మాట్లాడుతూ మాకు న్యాయం చేసిన రవికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు...ఈ కార్యక్రమంలో ఇంద్ర నగర్ కాలనీ అధ్యక్షులు గిరి, చక్రి, అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు...

## ఫోన్ ట్యాపింగ్‌తో వ్యక్తి గత స్వేచ్ఛను భంగం కలిగించడం దుర్మార్గమైన చర్య

**తప్పు చేసిన వారెవరైనా శిక్షార్హులే..**

**చట్టం నుండి తప్పించుకోలేరు**

**టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం."**



టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్లో ఫోన్ ట్యాపింగ్ లో భాగంగా నా వ్యక్తిగత, పొలిటికల్ నెంబర్ రెండు ఫోన్ నెంబర్లు ఫోన్ ట్యాపింగ్ అయ్యాయని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ గత బిఆర్ఎస్ పాలనలో 2023 ఎన్నికల సమయంలో నవంబర్ 14 నుండి 30వ తేదీ వరకు సుమారు 600 ఫోన్లు ట్యాపింగ్ చేసారని సిట్ గారు చెప్పారని అన్నారు. అందులో నా నెంబర్లు ఉన్నాయని చెప్పారు. ఇందులో కేసీఆర్, ఆనాటి పాలకుల ఆలోచన ప్రతిపక్ష పార్టీలు బ్రతకొద్దని, ట్యాపింగ్ ఆయుధంతో రాజకీయ నేతలను, సినీ ప్రముఖులను, వ్యాపారవేత్తలను, న్యాయ మూర్తులను అందరిని బ్లాక్ మెయిల్ చేసి అందరి జీవితాలతో ఆడుకున్నారని అన్నారు. ఫోన్ ట్యాపింగ్ చేసి అనేక కుటుంబాలలో చిచ్చు పెట్టి, ప్రతిపక్ష నాయకులకు నిద్రలేకుండా చేసి, వారు చేసే పనులను తెలుసుకోని బ్లాక్ మెయిల్ చేసి రాజకీయంగా వాడుకున్న దుర్మార్గమైన చర్య ఈ తెలంగాణ రాష్టంలో జరిగితే దేశం మొత్తం ఉలిక్కిపడింది అని అన్నారు. రాష్టంలో బిఆర్ఎస్ గత 8 ఏళ్లపాటు ఫోన్ ట్యాపింగ్ లు చేసారని, ఆ నాటి ప్రతిపక్ష నేత, నేటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పినట్టుగానే అవినీతి చేసిన వాళ్ళని చట్టం ముందు నిలబెడుతా ప్రభాకర్ రావు మీరు ఏ దేశంలో దాక్కున్నా తెలంగాణకు పిలిపిస్తా చట్టం ముందు నిలబెట్టే బాధ్యత నాది అని, ఈ రోజు అదే జరుగుతుంది అని అన్నారు. ఈ ఫోన్ ట్యాపింగ్ లో ఎస్ బిఐ మాజీ చీఫ్ ప్రభాకర్ రావుని మిగితా నిందితులందరిని వెంటనే శిక్షించాలి డిమాండ్ చేసారు..

## డిచ్ పల్లి రైల్వే స్టేషన్ లో ఎక్స్ ప్రెస్ రైళ్లు ఆపాలి

**ప్రయాణికుల సౌకర్యార్థం పుట్ ఓవర్ బ్రిడ్జ్ నిర్మించాలి**

**పిడిఎస్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ డిమాండ్**



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

డిచ్పల్లి రైల్వే స్టేషన్ లో ఎక్స్ప్రెస్ రైళ్లు ఆపాలనీ, అదే విధంగా పుట్ ఓవర్ బ్రిడ్జ నిర్మించాలనీ పిడిఎస్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా హైదరాబాద్ లో సౌత్ సెంట్రల్ రైల్వే సికింద్రాబాద్ రైల్ నిలయంలో జీఎం కార్యాలయంలో పిడిఎస్ యూ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ డిచ్ పల్లిలో తెలంగాణ యూనివర్సిటీ, ఏడవ బెటాలియన్ ఉన్నాయని, అన్ని జిల్లాల నుంచి వందల మంది విద్యార్థులు యూనివర్సిటీలో చదువుకుంటున్నారని, ఎక్స్ ప్రెస్ ట్రైన్ లో ప్రయాణించాలంటే నిజామాబాద్ వెళ్ళవలసి వస్తుందని, డిచ్ పల్లి ప్రాంతంలో ఉండే విద్యార్థులు ఉద్యోగస్తులు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.అదేవిధంగా రైల్వే స్టేషన్ పక్కన ప్రభుత్వ జూనియర్ కళాశాల, డిగ్రీ కాలేజ్ ఉండటం వలన విద్యారులు రోడ్ మీదకి రావాలనే ట్రైన్ పట్టాల మీద నుంచి రావాల్సి వస్తుందన్నారు. గతంలో అనేక ప్రమాదాలు జరిగిన సంఘటనలు ఉన్నాయని, కావున పుట్ ఓవర్ బ్రిడ్జ నిర్మించాలనీ అన్నారు. నిజామాబాద్ నుంచి సికింద్రాబాద్ వరకు డబుల్ ట్రాక్ లైన్ వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యూ నాయకులు సాయి కిరణ్, వంశీ, రాజేంద్ర ప్రసాద్, జై తదితరులు పాల్గొన్నారు.

## అధికారుల నిర్లక్ష్యం..

## దుర్గంధభరితంలో లక్ష్మీ నగర్ వాసులు..

**ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోని అధికారులు..**

**బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్..**



టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

మియాపూర్ డివిజన్ లక్ష్మీ నగర్ కాలనీలో డ్రైనేజీ లైన్ మళ్లించకుండా చెరువు సుందరీకరణ పేరుతో కనీస ప్రత్యామ్నాయం లేకుండా డ్రైనేజీ నీళ్లను కాలనీలోకి వదిలేయడం వలన కాలనీ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కాలనీ వాసులు విజ్ఞప్తి చేయగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటేస్టెడ్ ఎమ్మెల్యే, ఇంచార్జి రవికుమార్ యాదవ్ బీజేపీ నాయకులు , కాలనీ వాసులతో కలిసి పర్యటించి సంబంధిత జిహెచ్ఎంసి ఉప కమిషనర్, ఇరిగేషన్, వాటర్ వర్క్స్ అధికారులతో మాట్లాడి ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేయగా వారు సానుకూలంగా స్పందిస్తూ వెంటనే పరిశీలించి తగు తగు చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది లేనియెడల భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో జోనల్ కార్యాలయాన్ని ముట్టడించి అధికారులను రవికుమార్ యాదవ్ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు నరసింహ రాజు నియోజకవర్గ కన్వీనర్ రాఘవేంద్రరావు, సీనియర్ నాయకులు నాగుల గౌడ్, మాణిక్ రావు, గణేష్, జితేందర్, శ్రీనివాస్, శివరాజ్ ,శివ రెడ్డి,రాము,పాపయ్య, మొదలవారు పాల్గొన్నారు...

## జర్నలిస్టుల పిల్లల చదువుకు 50% రాయితీ కల్పించాలి..

**జిల్లా విద్యాశాఖ అధికారి విజయ కుమారికి వినతి..**

**ఉమ్మడి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎర్ర యాకన్న..**





టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

మేడ్చల్ జిల్లాలో పనిచేస్తున్న జర్నలిస్టులందరికీ పిల్లలకు చదువులో 50% రాయితీ కల్పించాలని కూకట్ పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎర్ర యాకన్న అన్నారు. మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలోని విద్య శాఖ కార్యాలయంలో జిల్లా విద్యాశాఖ అధికారి విజయ కుమారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎర్ర యాకన్న మాట్లాడుతూ జిల్లాలో పనిచేసే జర్నలిస్టులందరికి ఎలాంటి వేతనాలు లేకుండా ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కరించడానికి తమ వంతు కృషి చేస్తున్నామని, కావున జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు పాఠశాలల్లో చదువు కొరకు 50% రాయితీ కల్పించాలని ఆమెను కోరారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ కోశాధికారి పుట్టి నగేష్, జాయింట్ సెక్రెటరీలు నాగుల అంజిబాబు, సుజాత, సభ్యులు శైలజ తదితరులు పాల్గొన్నారు...

## సఖి సెంటర్‌ను విసిట్ చేసిన పోలీస్ కమిషనర్ సాయి చైతన్య



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని సఖి సెంటర్ ను సందర్శించారు. ఈ సంఘర్షణలో షెల్టర్ లో ఉన్న భాధిత మహిళాలతో మాట్లాడారు. గృహహింస, చీటింగ్ కేసు బాధితులతో మాట్లాడారు. 181 కాల్స్ డాష్ బోర్డు మిషన్ శక్తి డాష్ బోర్డు ను చెక్ చేశారు. ఫాలోఅప్ అండ్ కేసు రిజిస్ట్రేషన్ చెక్ చేశారు. సఖి సెంటర్ కేసెస్ ఫాలో అప్ విధానం, సఖి మైంటైనాన్స్ బాగుందని, భాధిత మహిళలకు అన్ని రకాల సేవలను సకాలంలో అందిస్తున్నారని సిబ్బందిని నిర్వాహకులను ప్రశంసించారు. అదేవిధంగా సఖి సెంటర్, భరోసా, ఐసీపీఎస్ అన్ని ఒకే చోట ఉంటే బాగుంటాయని సూచించారు. ఈ కార్యక్రమం లో డిస్ట్రిక్ట్ వెల్ఫేర్ ఆఫీసర్ రసూల్ బి, సుదం లక్ష్మి, స్నేహ సొసైటీ కార్యదర్శి డాక్టర్ సూరి సిద్దయ్య, సఖి సెంటర్ అదిమినిష్టరేటర్ భానుప్రియ, డీసీపీఓ చైతన్య, సఖి సిబ్బంది పాల్గొన్నారు.

## ఫార్మా యూనిట్ పేలుడు..

## ఒకరు మృతి, ఆరుగురికి గాయాలు

నాగ్‌పూర్: మహారాష్ట్రలోని నాగ్‌పూర్ జిల్లాలో విషాద సంఘటన జరిగింది. ఈ ప్రమాదంలో ఒక వ్యక్తి మరణించగా, ఆరుగురు గాయపడ్డారు. భిల్గావ్‌లోని అంకిత్ పల్ప్స్ అండ్ బోర్డ్స్ ప్రైవేట్ లిమిటెడ్ ప్లాంట్‌లోని గ్లాస్ లైన్ రియాక్టర్ లోపల పేలుడు సంభవించిందని పోలీసు అధికారులు తెలిపారు. రెస్క్యూ టీమ్ సంఘటనా స్థలానికి చేరుకుని.. గాయపడిన వారిని వైద్య చికిత్స కోసం కాంప్టీ పట్టణంలోని ఆస్పత్రికి తరలించారు. గాయపడిన వారిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉందని సీనియర్ పోలీసు అధికారి తెలిపారు. ఈ పేలుడుకు గల కారణాలు ఇంకా తెలియరాలేదు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

TIMES OF VARTHA (18-06-2025)M_nelgiri main pages (13-02).qxd 6/18/2025 6:30 AM Page 7



# రెంజల్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన పోలీస్ కమిషనర్...





టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి / రెంజల్

నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య మంగళవారం రెంజల్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన స్టేషన్ పనితీరును నిశితంగా పరిశీలించి,సిబ్బందికి పలు కీలక సూచనలు,ఆదేశాలు జారీ చేశారు.కమిషనర్ స్టేషన్ మొత్తం కలియతిరిగి, రిసెప్షన్ సెంటర్ మరియు కంప్యూటర్ విభాగాల పనితీరును అడిగి తెలుసుకున్నారు.అలాగే, స్టేషన్‌లో 5%వా% విధానమైన సార్టింగ్, సెట్టింగ్ ఇన్ ఆర్డర్, షైనింగ్, స్టాండర్డైజింగ్, సస్టెయినింగ్ అమలు తీరును పరిశీలించారు. వాహనాల పార్కింగ్ వ్యవస్థను కూడా ఆయన తనిఖీ చేశారు. సైబర్ మోసగాళ్ల బారిన పడకుండా ప్రజలను అప్రమత్తం చేయాలని, సైబర్ నేరాలపై విస్తృత అవగాహన కల్పించాలని కమిషనర్ ఆదేశించారు. గేమింగ్ యాప్‌ల పట్ల ప్రజలు మోసపోకుండా ఎప్పటికప్పుడు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.ప్రమాదాల నివారణ, నేరాల కట్టడిపై దృష్టి సారించడం జరిగిందని రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కమిషనర్ సిబ్బందికి సూచనలు చేశారు.ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి ప్రయాణించాలని ఆయన సూచించారు. గంజాయి నిర్మూలనకు పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయాలని ఆదేశించడంతో పాటు, గంజాయికి బానిసలైన వారికి కౌన్సిలింగ్ ఇవ్వాలని సూచించారు. అనంతరం, కమిషనర్ పోలీస్ స్టేషన్ సిబ్బంది సాధకబాధలను అడిగి తెలుసుకున్నారు. సీపీ వెంట బోధన్ ఏసీపీ శ్రీనివాస్, బోధన్ రూరల్ సీఐ విజయ్ బాబు,రెంజల్ ఎస్ఐ చంద్రమోహన్ తో పాటు స్టేషన్ సిబ్బంది ఉన్నారు.

## బైక్ అదుపుతప్పడంతో చికిత్స పొందుతూ ఒకరు మృతి..

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్

బైక్ అదుపుతప్పడంతో చికిత్స పొందుతూ ఒకరు మృతి చెందారని మాక్లూర్ ఎస్సై రాజశేఖర్ తెలిపారు.ఆయన తెలిపినప్రకారం వివరాలు. మాక్లూర్ మండలంలోని బోర్గం గ్రామాపంచాయతి పరిధి గాంధీ నగర్ కు చెందిన కొయ్యడ శంకర్ వయస్సు 62 సంవత్సరాలు.తన స్వంత బైక్ పై షుగర్ టెస్ట్ చేయించు కోవటానికి, గాంధీనగర్ నుండి నిజామాబాద్ ఆసుపత్రికి వేలుచుండగా, మార్గ మధ్యం మానిక్ బండార్ దాటిన తర్వాత,బైక్ అదుపుతప్పి కిందపడగా్ జనరల్ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మరణించాడు. దీనితో మృతుని కుమా రుడు శివ కుమార్ పిర్యాదు మేరకు కేసు నమోఫు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని మాక్లూర్ ఎస్ ఐ తెలిపారు.

## డికె శివకుమార్ సోదరుడు సురేష్‌కు ఈడీ సమన్లు

కర్ణాటక ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్ సోదరుడు, మాజీ ఎంపీ డీకే సురేశ్‌కు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ ) సమన్లు జారీ చేసింది. మనీలాండరింగ్ కేసుకు సంబంధించి విచారణ నిమిత్తం ఈ సమన్లు పంపినట్టు అధికార వర్గాలు వెల్లడించాయి. జూన్ 19న విచారణకు హాజరు కావాలని నోటీసుల్లో సూచించారు. గత ఏప్రిల్‌లో ఐశ్వర్య గౌడ అనే మహిళను ఈడీ అరెస్టు చేసింది. ఈమెకు పలువురు ప్రముఖ రాజకీయ నాయకులతో పరిచయాలు ఉన్నాయని, అప్పట్లో వార్తలు వచ్చాయి. తాను పలుకుబడి కలిగిన రాజకీయ నాయకులకు సన్నిహితురాలినని, బంగారం, నగదు, బ్యాంకు డిపాజిట్లపై అధిక లాభాలు ఇప్పిస్తానని నమ్మించి పలువురిని ఆమె మోసం చేసినట్టు ఆరోపణలు ఉన్నాయి.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ సీనియర్ నేత కూన శ్రీశైలం గౌడ్ జన్మదిన వేడుకలు..

### శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ యువనాయకులు గంగారాం..

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



కుత్బుల్లాపూర్ నియోజకవర్గ వ్యాప్తంగా గాజులరామారం మహాదేవపురం బాలయ్య నగర్ కమాన్ వద్ద కాంగ్రెస్ యువనాయకులు, ఇ.గంగారాం ఆధ్వర్యంలో రాజకీయ ప్రముఖులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో వేడుకల్లో హజరయ్యారు. శ్రీశైలం గౌడ్ జన్మదినం సందర్భంగా ప్రత్యేకంగా పలువురు తీసుకొచ్చిన కేక్‌లను కట్ చేయించి ఆయనకు తినిపించారు. శాలువాలు కప్పి, బొకేలు, జ్ఞాపికలను అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు రాజకీయ నాయకులు, కుల సంఘాల నాయకులు శ్రీశైలం గౌడ్ కు జన్మదిన శుభాకాంక్షలను తెలిపారు..

## నేడు మండల స్థాయి స్పోర్ట్స్ స్కూల్ సెలక్షన్

### మండల విద్యాశాఖ అధికారి శ్రీహరి

టైమ్స్ ఆఫ్ వార్త -గాంధారి

తెలంగాణ ప్రభుత్వ క్రీడా పాఠశాలలు హకీంపేట్,కరీంనగర్,అదిలాబాద్ 2025-2026 విద్యా సంవత్సరానికి 4వ తరగతి ప్రవేశానికి విద్యార్థిని విద్యార్థులకు ఎంపిక చేస్తున్నట్లు మండల విద్యాశాఖ అధికారి శ్రీహరి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...గాంధారి మండల కేంద్రంలో నేడు మండల స్థాయి స్పోర్ట్స్ స్కూల్ సెలక్షన్ గాంధారి మండలంలోని నాలుగో తరగతి చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులు స్పోర్ట్స్ స్కూల్ లలో ప్రవేశాల కొరకు వారి యొక్క బోనాఫైడ్,మరియు ఆధార్ కార్డు జిరాక్స్,తీసుకొని నేడు 9 గంటలకు జడ్పీహెచ్ఎస్ గాంధారి స్కూల్లో రావాలని ఆయన తెలిపారు.

## బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదానం

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



జిల్లాలోని బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో మంగళవారం సనాతన ధర్మ బాయిజమ్మ సాయి భక్తి ప్రచార ధార్మిక సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ సహకారంతో గర్భిణులకు బాలింతలకు, డయాలసిస్ రోగులకు, అన్నార్తులకు సాయి భోజన్ అన్నదానం చేసినట్లు ట్రస్ట్ వ్యవస్థాపకులు, ప్రముఖ విద్యావేత్తలు డాక్టర్ కాంపల్లి శంకర్, రాజేశ్వరిలు తెలిపారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని, గర్భిణీలు, బాలింతలు, రోగులు, అన్నార్తులు, ఆసుపత్రి సిబ్బంది, సాయి భోజన్ అందజేశారు. ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ కాంపల్లి శంకర్, రాజేశ్వరి లు మాట్లాడుతూ ట్రస్ట్ ద్వారా ఆకలితో ఉన్నవారిని అతిథి సత్కారంతో ఆదరించి, అన్నదానంతో తృప్తి పరుచుద్దామని పిలుపునిచ్చారు. సేవే లక్ష్యం, సేవే మార్గంతో ట్రస్ట్ కొనసాగుతుందని, మానవ సేవే మాధవ సేవ అని త్రవిద్య, శ్రవిద్య, త్రయాక్షర్ అని తెలిపారు. బాయిజమ్మసాయి సేవా ట్రస్ట్ ద్వారా అన్నదానం, సాయం అందించాలని అనుకునేవారు ట్రస్ట్ మేనేజర్ 81065 50532, ఫౌండర్స్ 9959269975, 9949041595 సెల్ నెంబర్లను సంప్రదించాలని సూచించారు.ఈ కార్యక్రమములో ట్రస్ట్ మేనేజర్ బొద్దున సతీష్, సభ్యులు కాంపల్లి రాజేశ్వరి, జేరిపోతుల చంద్రకళ, సేవకులు పోతురాజుల తిరుపతి, కోదాడ మల్లేష్, కాడపాక మహేందర్ లు పాల్గొన్నారు.

# మావోయిస్టుల పేరిట 600ఫోన్లు ట్యాపింగ్

మొదటి పేజీ తరువాయి



ప్రశ్నించనుంది. అప్పటి టిపిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డికి సన్నిహితులు గాలి అనిల్, వినయ్ రెడ్డిల ఫోన్‌లు ట్యాప్ చేసి స్వాధీనం చేసుకున్న డబ్బుపై కూడా సిట్ ఆరా తీసింది. పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, రాజగోపాల్ రెడ్డి, వివేక్ వెంకటస్వామి, ఈటల రాజేందర్‌కు చెందిన కంపెనీల డబ్బును ఫోన్లు ట్యాప్ చేసి టాస్క్‌ఫోర్స్ ద్వారా స్వాధీనం చేసుకున్నట్లు గుర్తించారు. 2023 ఎన్నికల సమయంలో ట్యాపింగ్ బాధితుల్లో బిఆర్ఎస్ నేతలు,ఎంఎల్‌ఎల కూడా ఉన్నారు. పార్టీకి వ్యతిరేకంగా పనిచేస్తున్న వారి ఫోన్లు ట్యాప్ చేశారని సిట్ ఇప్పటికే ఆధారాలు సేకరించింది.వ్యాపారవేత్తలపై దాడుల కోసం టాస్క్ ఫోర్స్ ఏర్పాటు : ట్యాపింగ్ కోసం ప్రభాకర్ రావు ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేసుకున్నారు. శ్రవణ్ రావు ద్వారా సమాచారం తెప్పించుకొని ప్రణీతరావుకు ప్రభాకర్ రావు సమాచారం ఇచ్చేవారని తేలింది. ట్యాపింగ్ ద్వారా వచ్చిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు భుజంగరావుకు ప్రణీత్ ఇచ్చారని భుజంగరావు, తిరుపతన్న నేరుగా బిఆర్ఎస్ నేతలకు ఫోన్ చేసి స్థితిగతులను ఎప్పటికప్పుడు వివరించినట్లు పోలీసులు గుర్తించారు. ప్రతిపక్ష నాయకుల వైపు ఎవరైనా వెళ్తుంటే వెంటనే అధికారపక్ష నేతలకు ఫోన్ చేసి సమాచారం ఇచ్చారు. ప్రతిపక్ష పార్టీలకు ఆర్థిక సాయం చేస్తున్న వారిపై నిఘా పెట్టి పోలీసులతో దాడులు చేయించారు. వ్యాపారవేత్తలపై దాడుల కోసం టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేసి, దానిని ఒఎస్‌డి రాధా కిషన్ రావును ప్రభాకర్ రావు ఉపయోగించుకున్నట్లు సమాచారం. డబ్బులు ఎవరైనా తీసుకువెళ్తుంటే వెంటనే ట్యాప్ చేసి మరీ అధికారులు పట్టుకున్నట్లు పోలీసులు గుర్తించారు.

ప్రభాకర్‌రావు నుంచి కీలక విషయాలను రాబట్టిన అధికారులు ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం వెలుగులోకి రాగానే అందులో కీలకంగా వ్యవహరించిన మాజీ ఐపీఎస్ అధికారి ప్రభాకర్ రావు యుఎస్ వెళ్లిపోయారు. దీంతో ఆ అంశంలో మిగిలిన అధికారుల ప్రమేయాన్ని సిట్ అధికారులు అరెస్ట్ చేసి విచారించారు. ప్రభాకర్ రావు ఆదేశాల మేరకే తాము ఈ విధంగా వ్యవహరించామని సిట్ అధికారుల ఎదుట వారు స్పష్టం చేశారు. దీంతో యుఎస్‌లోని ప్రభాకర్ రావును భారత్‌కు రప్పించే ప్రయత్నం చేశారు. దాంతో ఆయన సుప్రీంకోర్టును ఆశ్రయించారు. సుప్రీంకోర్టు కీలక ఆదేశాలతో ఆయన హైదరాబాద్ తిరిగి వచ్చి.. సిట్ అధికారుల ముందు విచారణకు హాజరయ్యారు. సిట్ అధికారుల విచారణలో తొలుత ఆయన ప్రశ్నలను దాట వేసినట్లు సమాచారం. అనంతరం వరుసగా జరిగిన విచారణలో ఆయన నుంచి సిట్ అధికారులు కీలక విషయాలను రాబట్టినట్లు తెలుస్తోంది.

## బనకచర్లపై అఖిలపక్షం

హైదరాబాద్: ఆంధ్రప్రదేశ్ ప్రభు త్వం తలపెట్టిన గోదావరి- బనకచర్ల లింక్ ప్రా జె క్టు విషయంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం కీలక ని ర్ణ యం తీసుకుంది. బనకచర్ల ప్రాజెక్టుపై చర్చించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అఖిల పక్ష సమావేశాన్ని ఏ ర్పాటు చేసింది. ఈ ప్రాజెక్టుపై అన్ని పార్టీల లోక్ సభ, రాజ్యసభ సభ్యులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వాలని నిర్ణయించింది. రాష్ట్ర సచివాలయంలోని నీటిపారుదల శాఖ కార్యాలయంలో నే డు సాయంత్రం 4 గంటలకు నీటి పారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి బనకచర్లపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ (పిపిటీ) ఇవ్వనున్నారు. ఈ కార్యక్రమానికి సీఎం రేవంత్‌రెడ్డి సైతం ముఖ్య అతిథిగా పాల్గొననుండగా కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లతో పాటు బిజెపి, బిఆర్ఎస్, ఎంఐఎం పార్లమెంట్ సభ్యులను కూడా రాష్ట్ర ప్ర భుత్వం ఆహ్వానించింది. ఈ మేరకు నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి వారికి ఆహ్వాన లేఖలను పంపించారు.గోదావరి బనకచర్ల లింక్ ప్రాజెక్టుపై రాష్ట్ర ప్రభుత్వం అభ్యంతరాలు వ్యక్తం చేస్తుందని,అందులో భాగంగా 22 జనవరి 2025 న కేంద్ర ఆర్థిక, జల్‌శక్తి మంత్రులకు రాసిన లేఖలను సైతం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్ని పార్టీలకు ఆహ్వాన పత్రికతో పాటు ఈ లేఖలను సై తం పంపించారు.
ఈ ప్రాజెక్టు విషయంలో అభ్యంతరాలను తెలుపుతూ జూన్ 3న సిఎం రేవంత్ రెడ్డి తో కలిసి కేంద్ర మంత్రి సిఆర్ పాటిల్‌ను కలిసి వి షయాన్ని వివరించినట్టుగా ఆ లేఖలో మంత్రి ఉ త్తమ్ పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో అన్ని అంశాల ను దృష్టిలో ఉంచుకొని తదుపరి చర్యలు తీసుకునేందుకు నేడు ఈ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ని ర్వహించబోతున్నట్లు మంత్రి ఉత్తమ్ ఆహ్వాన లేఖ లో తెలిపారు. ఎపి ప్రభుత్వం కేంద్ర జలశక్తి శాఖ వద్దకు బనకచర్ల ప్రాజెక్టును నిర్మించేందుకు ప్రతిపాదనలు పంపిందని, ప్రాథమిక అధ్యయనంలో, ఈ ప్రాజెక్ట్ 1980 నాటి గోదావరి జల వివాద ట్రి బ్యునల్ అవార్డు, ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం 2014ను ఉల్లంఘించినట్లు కనిపిస్తోందని మంత్రి ఉత్తమ్ అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ ఈ ఏడాది జనవరి 22వ తేదీన కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాశారు. ఈ ప్రాజెక్ట్ తెలంగాణ ప్రజల నీటి హక్కులను హరించేలా ఉందని ఆ లేఖలో మంత్రి పేర్కొన్నారు. దీనిపై స్పందించిన కేంద్ర జల్‌శక్తి శాఖ తమకు ఎపి నుంచి ఎలాంటి డిపిఆర్ అందలేదని పేర్కొంది. ఆ తర్వాత కూడా పలుమార్లు మంత్రి ఉత్తమ్ కేంద్రానికి లేఖలు రాశారు. ఎపి జలశక్తి శాఖకు ప్రతిపాదనలు పంపినందున దీనిని అడ్డుకునేందుకు ఎలా ముందుకెళ్లాలన్న విషయం చర్చించేందుకు రావాలని అన్ని పార్టీలకు మంత్రి ఉత్తమ్ విజ్ఞప్తి చేయడంతో నేడు అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది.

### నీటిని తరలించే హక్కు మాకూ ఉంది: ఎపి మంత్రి నిమ్మల రామానాయుడు

తెలంగాణ ప్రాజెక్టులకు సంబంధించి అప్పుడు, ఇప్పుడు సిఎం చంద్రబాబు సానుకూలంగా ఉన్నారని ఆంధ్రప్రదేశ్ జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు స్పష్టం చేశారు. ఎపి సచివాలయంలో మంగళవారం ఆయన బనకచర్ల ప్రాజెక్టుపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో తగిన మదింపు లేకుండా ఎగువన ప్రాజెక్టులు కడితే నష్టపోయేది ఎపి రైతులేనన్నారు. దిగువ పరీవాహక ప్రాంతాల ప్రత్యేక హక్కులు గురించి మాత్రమే చంద్రబాబు మాట్లాడారని ఆయన పేర్కొన్నారు. అంతే తప్ప తెలంగాణ ప్రాజెక్టులను ఆపాలనే ప్రయత్నం కాదన్నారు. గతంలో సీతమ్మ బ్యారేజీ, సీతారాం సాగర్ లిఫ్టును కూడా తాము వ్యతిరేకించ లేదన్నారు. గోదావరి నుంచి ఇతర రివర్ బేసిన్‌లకు నీటిని తరలించే హక్కు చట్టం ప్రకారం తమకు ఉందని ఆయన స్పష్టం చేశారు.

## భోజనం పెడుతున్నారు సరే.. మరి మంచినీళ్లు..?



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ మండలం కల్దుర్కి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో తాగునీటి సమస్య ఏర్పడింది. మంచి నీళ్లు లేకపోవడంతో విద్యా ర్థులు ఇబ్బందులు ఎదు ర్కొంటున్నారు. మంగళవారం మధ్యాహ్న భోజనం అనంతరం విద్యార్థులు ప్రధాన రహదారి దాటుకుని బస్టాండ్ పక్కనున్న వాటర్ ట్యాంక్ వద్దకు వెళ్లి మంచినీళ్లు తాగుతున్నారు. పాఠశాలలో మంచినీటి సమస్య ను పరిష్కరించాలని పిల్లలు, వారి తల్లిదండ్రులు కోరుతున్నారు.

## ఇది హేయమైన చర్య

మొదటి పేజీ తరువాయి

ఆగ్రహం వ్యక్తం చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం వారి అవసరాలకు అనుగుణంగా ఫోన్ ట్యాపింగ్‌ను వాడుకుందని ఆరోపించారు. 2023 ఎన్నికల్లో ఓడిపోతామని తెలిసి హార్డ్ డిస్క్‌లను ప్రభాకర్ రావు ధ్వంసం చేయించారన్నారు. ప్రభాకర్ రావు, అప్పటి చీఫ్ సెక్రటరీ కలిసి హార్డ్ డిస్క్‌లు ధ్వంసం చేశారని టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు.

## టెహరాన్‌ను ఖాళీ చేయండి

### ఖమేనీ ఎక్కడ దాక్కున్నాడో మాకు తెలుసు

### సోషల్ మీడియా పోస్టులో ట్రంప్ సంచలన వ్యాఖ్యలు

మొదటి పేజీ తరువాయి

ఇరాన్ రాజధాని టెహ్రాన్‌పై ఇజ్రాయెల్ దాడుల నేపథ్యంలో ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అల్ ఖమేనీ రహస్య ప్రదేశంలో దాక్కున్నట్లు వార్తల వచ్చిన విషయం తెలిసిందే. ఖమేనీ మట్టుబెడితే తప్ప తమ రెండు దేశాల మధ్య యుద్ధం ఆగదని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు సైతం తాజాగా ప్రకటించడం విదతమే. ఈ నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. 'ఖమేనీ ఎక్కడ దాగి ఉన్నాడో అమెరికాకు తెలుసు. అయితే ప్రస్తుతా నికయితే ఆయనను హతమార్చాలని అనుకోవడం లేదు. ఆయన ఓ ఈజీ టార్గెట్ , ప్రస్తుతానికయితే అక్కడ సురక్షితం గా ఉన్నారు' అని అన్నారు. 'అయితే క్షిపణులు సామాన్య పౌరులను బలి తీసుకోవడాన్ని సైతం మేము కోరుకోవడం లేదు. మా ఓపిక తగ్గిపోతోంది. మీరు ఈ విషయాన్ని నా దృష్టికి తీసుకువచ్చినందుకు థ్యాంక్స్' అని అన్నారు. ఈ మేరకు తన ట్రూత్ సోషల్ మీడియా మంగళవారం ఓ పోస్టును ఉంచారు. అంతేకాదు ఇరాన్ బేషరతుగా లొంగిపోవాలని కూడా ఆయన డిమాండ్ చేశారు.

